# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 421 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.25.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## కేటీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి, బర్త్ డే విషెస్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24**

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్న మవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలన్నారు. కెటిఆర్‌కు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. కెటిఆర్ 48వ బర్త్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కేక్ కటింగ్ కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు చేయిస్తున్నారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించి, పేదలు బట్టలు, అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. తెలంగాణ భవన్ లో పండుగ వాతావరణం నెలకొంది. తమ అభిమాన నాయకుడిపై తమకున్న ప్రేమను చాటుకునేందుకు రకరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.

## బి జె పి మెడలు వంచైనా బిసి రిజర్వేషన్లు సాధిస్తాం రేవంత్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . బీసీలకు రిజర్వేషన్ల విషయంలో ఆత్మవిశ్వాసంతో కూడిన వ్యాఖ్యలు చేశారు. బీసీ హక్కుల కోసం అవసరమైతే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మెడలు వంచైనా రిజర్వేషన్లు సాధించి తీరతామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీసీ సామాజిక న్యాయం కోసం తన ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ దిశగా ముందడుగు వేసే సమయం ఆసన్నమైందని చెప్పారు.

42% రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు నిర్వహణకు కసరత్తు

రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం తెలిపారు. ఈ రిజర్వేషన్లతో త్వరలోనే స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోందని పేర్కొన్నారు. రైతుల ఉద్యమం సమయంలో మొదట మోడీ ప్రభుత్వం మొండికేసినప్పటికీ, చివరకు క్షమాపణ చెప్పే స్థితికి రావాల్సి వచ్చిందన్న ఉదాహరణను చెప్పుతూ, బీసీ రిజర్వేషన్ అంశంలోనూ అదే జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.



బీజేపీ ధోరణిని విమర్శించిన సీఎం

బీజేపీ రాజకీయ ధోరణి ఏమిటంటే 'తొలుత ససేమిరా అంటారు, తర్వాత పారిపోతారు' అని విమర్శించిన సీఎం రేవంత్, బీసీల విషయంలో తమ ప్రభుత్వ లక్ష్యం చాలా స్పష్టమని అన్నారు. బీసీలకు న్యాయం చేయాలన్నది తమ ఆలోచన మాత్రమే కాదు, సంకల్పమని చెప్పారు. కేంద్రంలో ఉన్న బీజేపీ అడ్డుపడినా, తమ నిర్ణయాన్ని అమలు చేయడంలో వెనకడుగు వేయమని ఆయన తేల్చి చెప్పారు.

## సీఎం చంద్రబాబు నాయుడు, అధ్యక్షతన నేడు కేబినెట్ సమావేశం!

**అమరావతి నివాస్ న్యూస్ జూలై 24**

సీఎం చంద్రబాబు నాయుడు,అధ్యక్షతన వెలగపూడిలోని సచివాల యంలో ఏపీ కెబినెట్ భేటీ గురువారం ఉదయం 11 గంటలకు జరగనుంది, ఈ భేటీకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, సీఎస్ సహా ప్రభుత్వ సలహాదారులు హాజరుకానున్నారు. 42 అంశాల ఎజెండాతో ఏపీ కేబినెట్ సాగనుంది. ఈ భేటీలో ప్రధానంగా అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. బీపీఎస్, ఎల్ఆర్ఎస్ స్కీమ్‌లకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలపనుంది. బిల్డింగ్ పీనలైజేషన్ లేఔట్ రెగ్యులరైజేషన్‌లకు ఆమోదం వల్ల నిర్మణాలు, లేఔట్లు క్రమబద్ధరించుకునే అవకాశం ఉంది. సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు సంబంధించి కూడా కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది. ఏపీకి పెట్టుబడులు, కొత్త పరిశ్రమలు లక్ష్యంగా బాబు సింగపూర్ పర్యటనపై చర్చ సాగనుంది. రాజధాని అమరాతికి నిర్మాణానికి భూసేకరణపై కూడా చర్చ చేయనున్నట్లుగా తెలుస్తోంది. ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలపనుంది. సీఆర్డీఏ ప్రతిపాదనలకు సంబంధించి చర్చ, ఆమోదించనుంది. నాలా చట్ట సవరణకు సంబంధించి కేబినెట్ చర్చించనుంది. పలు సంస్థలకు భూ కేటాయిం పుపై కేబినెట్‌లో నిర్ణయం



తీసుకోనున్నారు. నాలుగు కొత్త పాలసీలకు సంబంధించి కేబినెట్‌లో చర్చ జరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వంలో సైన్స్ అండ్ టెక్నాలజీ కొత్త శాఖ ఏర్పాటు సంబంధించి చర్చించే అవకాశం ఉంది. రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించి టేబుల్ ముఖ్యంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి.

## రైతన్నలకు భారీ గుడ్ న్యూస్! ఆగస్టు 2న పీఎం కిసాన్ నిధులు జమ!



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 24**

ప్రధానమంత్రి కిసాన్ యోజన నిధుల విడుదల తేదీ దాదాపు ఖరారైంది. దేశంలోని రైతులకు అందించే పీఎం కిసాన్ యోజన 20వ విడత సహాయ నిధులు ఆగస్టు 2న అన్నదాతల అకౌంట్లో జమ కానున్నాయి. పీఎం నరేంద్ర మోడీ వారణాసి పర్యటన ఆగస్టు 2న ఉండగా.. ఆరోజు జరిగే బహిరంగ సభలో ఈ నిధులను విడుదల చేయనున్నట్టు జాతీయ మీడియా కథనాలు వెలువరించింది. కాగా గతంలో కూడా ప్రధానివారణాసి పర్యటనలోఉన్నపుడే 17వ విడత నిధులు విడుదల చేసారు.






## ఖర్గే, రాహుల్ తో సీఎం రేవంత్ కీలక సమావేశం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24**

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి అంశాలు, కులగణన తీరుపై సీఎం వివరణ ఇచ్చారు. శాసనసభ ఆమోదించిన బిల్లులతో పాటు ప్రధానంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ల ఆర్డినెన్స్ పై ఖర్గేతో చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం ఆయన కేంద్ర పెద్దలను కూడా కలవనున్నట్లు సమాచారం.

## పవన్ను అభినందించిన సీఎం!




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 24**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ను సీఎం చంద్రబాబు అభినందించారు. 'హరిహర వీరమల్లు'కు విశేష స్పందన లభిస్తుండటం ఆనందంగా ఉందని చంద్రబాబు అన్నారు. అమరావతిలో కేబినెట్ భేటీ సందర్భంగా సూపర్ హిట్ కావాలంటూ ఆకాంక్షించారు. దీంతో చంద్రబాబుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. జనసేన నేతలు సంబరాలు చేసుకుంటున్నారు.

## 'ఏ నిమిషం కూడా మిమ్మల్ని మర్చిపోను విస్మరించను పొంగులేటి

**వచ్చే సోమ, మంగళ వారాల్లో నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై చర్చిద్దాం**

**ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ కోర్టు పరిధిలోని అంశం**

**ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో.న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం**

**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24**

తెలంగాణ సమయం ప్రతినిధి, వైరా, జూలై 24: ఏ నిమిషం కూడా జర్నలిస్టులను మర్చిపోను... విస్మరించనని... ఇందిరమ్మ ప్రభుత్వ ఏర్పడ్డంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని.... గత 18నెలలుగా ప్రజాపాలన సజావుగా సాగడంలో వారి సహకరం ఉందని... వారి న్యాయపరమైన కోరికలు తీర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. వైరాలోని శబరి గార్డెన్స్లో గురువారం జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే... రంగ రంగ వైభవంగా వైరా పట్టణంలో ఏర్పాటు చేసుకున్న ఐజేయూ మహాసభకు నేను రావడం ఆనందంగా ఉంది. పదేండ్ల పాటు అధికారంలో ఉన్న ఆనాటి ప్రభుత్వంలో నేనూ కొంతకాలం ఉన్నప్పటికీ మీకోసం ఏమి చేయలేని నిస్సహాయక స్థితిలో కొనసాగాను. ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, నిజాన్ని వెలికితీయడంలో మీరు పడ్డ బాధలు నాకు తెలుసు. ఈ జిల్లాలోనే కాదు... రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఇబ్బందులు పడ్డ జర్నలిస్టులు ఉన్నారు. మీరు కోరుకున్న మూడు కోరికల్లో ఒకటి ఇండ్ల స్థలాల కేటాయింపు సుప్రీం కోర్టు పరిధిలో ఉంది. ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో.... న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం. నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై సోమ లేదా మంగళవారాల్లో చర్చించి ఎలా చేస్తే బాగుంటుందో ఓ నిర్ణయం తీసుకుందాం. దీనిపై ఓ స్పష్టత వస్తే హెల్త్ కార్డులు




ఇవ్వడమనేది పెద్ద ఇబ్బంది కాదు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చేదాంట్లో జర్నలిస్టులు కూడా ప్రధాన పాత్ర పోషించారు. ఎట్టి పరిస్థితుల్లో నేను కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ మీ న్యాయమైన కోరికలను నెరవేర్చే దాంట్లో పాజిటివ్ దృక్పథంతో ముందుంటామని మరోమారు స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. ఏదైనా ఓ నిర్ణయం తీసుకుంటే అది కాంప్లికేటెడ్ కావొద్దని... ఏ ఒక్కరూ కూడా వేలెత్తి చూపొద్దని ఉద్దేశ్యంతో మీడియా మిత్రుల కోరికల అమలుకు కాస్తా జాప్యం జరుగుతుంది. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఈ ప్రభుత్వం ఇవ్వదని పేర్కొంటూ ఈ సభకు ఆహ్వానించిన సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.

# ఆయిల్ ఫామ్ అంతర పంటగా కోకో పంట సాగు పై రైతులకు అవగాహన



కురవి జూన్ 25(నివాస్ న్యూస్) మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల ఉద్యానవన వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ అంతర పంటగా కోకో పంట సాగు పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆత్మ మరిపెడ డివిజన్ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఆయిల్ ఫామ్ హబ్బుగా మార్చాలని నిశ్చయంతో పనిచేస్తుందని, మిరప పత్తి పంటలతో పోల్చుకుంటే రైతులకు శ్రమ తక్కువ, పెట్టుబడి తక్కువ అత్యధిక లాభాలు గడించే అవకాశాలు ఆయిల్ ఫామ్ సాగు వల్ల లభిస్తుందని, దానితోపాటు అంతర పంటగా కోకో పంటను వేయడం వల్ల అత్యధిక వాన్ని గడించడమే కాకుండా తేమను కాపాడుతూ భూమిలో సారాన్ని పెంచే అవకాశం ఈ పంటతో కలుగుతుందని, ప్రభుత్వం ఇచ్చే రాయితీలను తీసుకొని ఆయిల్ ఫాం సాగు చేయాలని కోరారు. ఆయిల్ ఫామ్ సాగుతో అధిక రాబడి పొందిన మేక వెంకట్ రెడ్డి కు చెక్కునుఅందజేయడం జరిగినది . ఉద్యానవన జిల్లా అధికారి మరియన్న, ఎంపీడీవో వీరబాబు మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, వ్యవసాయ, ఉద్యానవన అధికారులు రైతులు పాల్గొన్నారు.

# విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి: యూఎస్పిసి నాయకులు బుటారి రాజు.




**నివాస్ న్యూస్ దుమ్ముగూడెం**

ప్రభుత్వాలు మారినా పాలకులు విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదని, ఎన్నికల మేనిఫెస్టోలో ఆకర్షితులైన ప్రజలు తమ ఆకాంక్షలను నెరవేరుస్తారని గెలిపిస్తే గత పాలకులకు తీసిపోని విధంగా పాలన కొనసాగిస్తున్నారని, ఉమ్మడి రాష్ట్రంలో పరిష్కారానికి నోచుకోని సమస్యలతో పాటుగా ప్రత్యేక రాష్ట్రంలో దశాబ్ద కాలంగా మరికొన్ని విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు వాటికి జమ అయినాయని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధ చూపి తన నిజాయితీని నిరూపించుకోవాలని యూఎస్పీసీ నాయకులు బుటారి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసి) విద్యారంగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన మూడు దశల పోరాట కార్యక్రమాలలో భాగంగా స్థానిక దుమ్ముగూడెం మండల తాహసిల్దార్ అశోక్ కుమార్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరం హాజరైన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ.... కనీసంగా ఆర్థికేతర సమస్యలను పరిష్కరించి జిల్లా విద్యాశాఖ అధికారి, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, మండల విద్యాధికారి,డైట్, బీఈడీ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను బదిలీలు పదోన్నతుల ద్వారా భర్తీ చేసే ప్రక్రియను కూడా చేపట్టకపోవడం సరికాదన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు, చనిపోయిన ఉద్యోగి కుటుంబ సభ్యుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారి ఆర్థిక లాభాలను వెంటనే చెల్లించుటలో జాప్యం చేయడం బాధాకరమన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో భాషా పండితుల ఉన్నతీకరణ, సీఆర్టీలకు మినిమం బేసిక్ పే చెల్లింపు మరియు వారిని రెగ్యులర్ చేయడం లాంటి సమస్యలు పెండింగ్ లో ఉంచడం తగదని అన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ పే ను అమలు చేయడం, ఉద్యోగ భద్రత కల్పించడం లాంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలతో పాటుగా ఎయిడెడ్,గురుకుల,మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని, అన్ని యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను జారీ చేయాలని, అన్ని ఆసుపత్రులలో హెల్త్ కార్డులను అనుమతించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని, పీఆర్సీ నివేదికను తెప్పించుకొని జూలై 2023 నుంచి అమలు చేయాలని కోరారు.యు.ఎస్.పి.సి నాయకులతో ప్రభుత్వం వెంటనే చర్చించి సమస్యల పరిష్కారం పట్ల స్పందించని వెంటనే పోరాట కార్యక్రమాలను విరమింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాజు, జిల్లా కౌన్సిలర్ ఏ భాస్కర్, మండల ఉపాధ్యక్షులు సత్యమ్మ,సభ్యులు ఎల్ రవి, ప్రసాద్ టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఏ వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి ఎం సురేష్ బాబు,సభ్యులు జె దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల






కురవి జూలై 24(నివాస్ న్యూస్): మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూక్యా కిషన్ అధ్యక్షతనతో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశానికి ముఖ్య అతిధి గా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రబారి శ్యాంసుందర్ శర్మ మండల ఎన్నికల కమిటీ కన్వీనర్ శ్రీరామోజు నాగరాజు , జిల్లా కాన్సిల్ సభ్యులు కోడి రామకృష్ణ , బూత్ కమిటీ అధ్యక్షులు జిన్నె నరేందర్ , పొన్నెబోయిన ప్రభాకర్ , నీలం సతీష్, బానోత్ వెంకన్న, రావూరి వెంకన్న, జి సుమన్ జయప్రకాష్ సరిత శీను బద్రు తదితరులు పాల్గొన్నారు అలాగే మండల నూతన కమిటి ని ప్రకటించడం జరిగింది. కురవి మండల ప్రధాన కార్యదర్శులుగా జిన్నే కృష్ణ ,కొనతం వెంకటేష్ లు ఉపాధ్యక్షులు గా బొమ్మగాని నారాయణ, మాలోత్ వెంకన్న కోశాధికారి గా కోదుమూరి వెంకటేశ్వర్లు నియమించబడ్డారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.

**టీఎస్ యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్**




కురవి జూలై 24(నివాస్ న్యూస్)మండలం లో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం గురువారం రోజున ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో గెలిచిహౌహౌప్రభుత్వం ఏర్పడగానే పెండింగ్ డి ఎ లను ప్రకటిస్తామని, ఆరు నెలల్లో పిఆర్సి అమలు చేస్తామని, ఈ కుబేర్ లో పెండింగ్హౌహౌబిల్లులన్నిటిని క్లియర్ చేస్తామని, సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం సంవత్సరం నర కాలం గడిచిన ఇప్పటివరకు ఏ ఒక్కటి అమలు చేయలేదని అన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్యం పోస్టులను మంజూరు చేయాలని, 317 జిఓ బాధిత ఉపాధ్యాయులకు స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు తీసుకురావాలని,గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి,హౌహౌయూ ఆర్ ఎస్,హౌహౌసమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని,హౌహౌఅన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు పి మంజుల, టిపిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి విజయకుమార్ , వి శివకుమార్ , యూఎస్పీసీ ఉపాధ్యాయులు దైద వెంకటేశ్వర్లు , విజయరాజ్ , లక్ష్మయ్య , రవీందర్, బాలాజీ, వెంకటరాజు , కార్తీక్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి : జిల్లా క్రీడల అధికారి యం.పరంధామ రెడ్డి

**క్రీడలతోపాటు చదువులోనూ రాణించాలి: జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర రెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ ను అభినందించిన డి.వై.ఎస్.ఓ**






**నివాస్ న్యూస్ పాల్వంచ**

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని మైదానంలో జరగుతున్న జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ ను జిల్లా యువజన మరియు క్రీడలాధికారి ఎం.పరాధామరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఒలింపిక్ జండా ఊపి పరుగుపందెం పోటీలను ప్రారంభించారు.ఈ సందర్బముగా అయన మాట్లడుతూ.. భద్రాది జిల్లా అథ్లెట్లు రాష్ట్ర స్థాయిలో చాంపియన్లు గా నిలవాలని,చిన్న వయస్సు నుండి పిల్లలని క్రీడల పట్ల తల్లితండ్రులను ఉపాధ్యాయులను అభినందించారు.క్రీడా స్ఫూర్తితో ఛాంపియన్ల గా నిలిచి జిల్లాకు మంచి పేరు తెవాలని కొరారు.జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర రెడ్డి క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహకాలను అందించటానికి కృషి ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు.కిన్నెరసాని సబ్ ఇనస్పెక్టర్ సురేష్ మాట్లడుతూ ఒక జిల్లా అథ్లెటు అంతర్జాతీయ,జాతీయ స్థాయి పతకాలు సాదించటం ద్వారా జిల్లా పేరు గుర్తింపొవస్తుందని అన్నారు.ఈ సందర్బముగా జిల్లా ఆదివాసి సమితి అధ్యక్షుడు పూనమ్ కృష్ణ దొర మాట్లడుతూ..జిల్లాలో గిరిజన బాలబాలికల క్రీడలలో ప్రతిభ కలిగి ఉన్నారని వారిని క్రీడల వైపు నడిపించాలని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ను కొరారు.అనంతరము పోటిలలో విజేతలకు స్పోర్ట్స్ స్కూల్ హెడ్ మాస్టర్ లొడిగా రామారావు మరియు ఫీజికల్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు బహుకరించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు గొట్టాపు రాధాకృష్ణ అధ్యక్షత వహించగా,జిల్లా చీఫ్ కోచ్ పి.నాగేందర్ అద్వర్యంలో అథ్లెటిక్ కోచ్ లు,జన్ను గిరి ప్రసాద్,డి.మల్లికార్జున,స్పోర్ట్స్ స్కూల్ కోచ్ ప్రసాద్, నాగరాజు,శ్వేత,ఎర్రయ్య పోటీలను నిర్వహించారు . జోరున వర్షం పడుతున్న కూడా ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి సుమారు 600 మంది అథ్లెట్లు పాల్గున్నారని,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు.ఈ పోటీల నుండి 40 మంది అథ్లెట్లు ను ఎంపికచేసి అగస్ట్ 3 వతేది హనుమకొండ లో జరగబోవు రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ మరియు ఆగష్టు 7 వతేది జనగాం లో జరగ బోవు రాష్ట్ర సబ్ జానియర్ పోటీలకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్పోర్ట్స్ స్కూల్ పి ఈ టి దొడ్డ అంజయ్య, వార్డెన్ పోలేబోయిన వెంకటేశ్వర్లు, బాలు నాయక్,గంగారం పిడి బుగ్గ వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల పిడిలు,పి ఈ టి లు,పాఠశాల సిబ్బంది మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో పెరగనున్న జిల్లాలు వైసీపీ తప్పులను సరిచేస్తారా?

## విశాఖ లో కొత్తవలస మండలం -?




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 24**

ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా గుర్తించడంతోపాటు కొద్దిపాటి మార్పులు చేసింది. అదేవిధంగా అరకు పార్లమెంటు స్థానాన్ని రెండుగా జిల్లాలుగా ఏర్పాటు చేసింది. అయితే వైసీపీ చేపట్టిన జిల్లాల విభజనలో కొన్ని అభ్యంతరాలు వ్యక్తమయాయి. కొన్ని జిల్లా పేర్లు మార్చాలనే డిమాండుతోపాటు జిల్లా సరిహద్దులు మార్పు, జిల్లా కేంద్రాల మార్పు వంటి అంశాలపై ప్రభుత్వానికి సూచనలు అందాయి. కానీ, అప్పటి ప్రభుత్వం ఈ సూచనలను పరిగణలోకి తీసుకోలేదు. దీంతో ఎన్నికల సమయంలో ప్రజల సౌలభ్యం మేరకు జిల్లాలను విభజిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ మేరకు మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించి జిల్లాలపై సూచనలు ఇవ్వాలని తాజాగా ప్రభుత్వం కోరింది.

ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్,మున్సిపల్ మంత్రి నారాయణ, హోంమంత్రి వంగలపూడి అనిత, రోడ్లు, భవనాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జలవనరుల మంత్రి రామానాయుడు, పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తో ఉప సంఘం ఏర్పాటైంది. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ బృందానికి కన్వీనర్ గా వ్యవహరిస్తారు. మంత్రుల కమిటీ విధి విధానాలను జీవోలో స్పష్టంగా తెలిపారు.

ప్రభుత్వ సూచనలతో ప్రస్తుతం ఉన్న జిల్లాలు, వాటి పేర్లు, సరిహద్దులపై మంత్రుల కమిటీ సూచనలు చేయాల్సివుంది. ప్రాంతీయ ప్రాధాన్యతలు, చారిత్రక విశేషాలు ఆధారంగా జిల్లాల పేర్లు మార్చాలని ప్రభుత్వం భావిస్తోందని చెబుతున్నారు. ఇప్పటికే వైఎస్సార్ జిల్లాను వైఎస్సార్ కడప జిల్లాగా ప్రభుత్వం మార్చింది. అదేవిధంగా రాష్ట్రంలోని మిగతా జిల్లాల పేర్లపై ఏవైనా సూచనలు వస్తే వాటిని పరిశీలించనుందని సమాచారం.

గతంలో 26 జిల్లాలుగా ఏర్పాటు చేసిన సమయంలో కొన్ని చోట్ల ప్రజలు ఉద్యమాలు చేపట్టారు. జిల్లా కేంద్రాలను మార్చాలని, తమ మండలాన్ని పట్టణాన్ని మరో జిల్లాలో కలపాలని అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అయితే అప్పటి ప్రభుత్వం ఇలాంటి అభ్యంతరాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. దీంతో విజయవాడ నగరంలోని భాగమైన పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాలు కృష్ణా జిల్లాకు వెళ్లాయి. అదేవిధంగా విశాఖ నగరానికి సమీపంగా ఉన్న కొత్తవలస మండలం విజయనగరం జిల్లాలో కలిసింది. ఇదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా కొన్ని సమస్యలు ఉన్నాయని అంటున్నారు. మంత్రుల కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సమస్యలను గుర్తించి పరిష్కారాలను ప్రభుత్వానికి సూచించనుంది.

# లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ

**అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**



కురవి జూలై 24(నివాస్ న్యూస్):కొత్త రేషన్ కార్డులతో పేదల జీవితాల్లో నూతన ఆశలు నింపిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆహార భద్రతకు కట్టుబడి, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించడమే లక్ష్యంగా ముందడుగు వేసింది. ఈ దిశగా డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండలంలో, ఓం ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల పట్ల తీవ్రంగా అన్యాయం చేశాయి. పదేళ్లపాటు రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయని దారుణ చరిత్ర వారిది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల మొరలు ఆలకిస్తూ వారిని న్యాయహక్కుల మార్గంలో ముందుకు నడిపిస్తోంది," అని పేర్కొన్నారు.రేషన్ కార్డులు ద్వారా పేదలకు ఆహార భద్రతతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఒక్కో కుటుంబ సభ్యుడికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం దేశ చరిత్రలో ఓ గొప్ప మైలురాయిగా నిలుస్తోంది,'' అని వివరించారు.డాక్టర్ రామచంద్రనాయక్ కార్యకర్తలకు సూచిస్తూ, "కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో మనం మరింత చురుగ్గా ఉండాలి. ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత ప్రతి కార్యకర్తదే. ఈ కరపత్రాల ద్వారా గడపగడపకూ ప్రభుత్వ విజ్ఞతను తెలియజేయండి," అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పెద్ద సంఖ్యలో లబ్దిదారులు పాల్గొన్నారు. లబ్దిదారులు తమకు రేషన్ కార్డు అందించిన ఎమ్మెల్యే కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# రష్యాలో ఘోర విమాన ప్రమాదం49 మంది మృతి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24**

రష్యాలో అంగారా ఎయిర్ లైన్స్ కు చెందిన విమానం కూలిపోయింది. ప్రయాణికులతో వెళుతున్న విమానం కూలిపోవడంతో ఇందులో ప్రయాణిస్తున్న నలభై తొమిది మంది మృతి చెందినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ప్రయాణికులతో వెళుతున్న అంగారా ఎయిర్ లైన్స్ కు చెందిన విమానం అమూర్ ప్రాంతంలో కుప్పకూలిపోయింది. రష్యాకు తూర్పున ఉన్న చైనా సరిహద్దుల్లో విమానం కనిపించకుండా పోయిన కాసేపటికే విమానం కూలిపోయిందని చెబుతున్నారు. విమానంలో ప్రయాణిస్తున్న సిబ్బంది, ప్రయాణికులు అందరూ మరణించారని చెబుతున్నారు. కొద్దిసేపట్లో విమానం ట్రిండా ఎయిర్ పోర్టులో ల్యాండ్ అవ్వాల్సిన పరిస్థితుల్లో సాంకేతిక లోపంతో కూలిపోయినట్లు ప్రాథమికంగా నిర్ధారించా యాభై మందిలో 43 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. చైనాకు శివార్లలో ఉన్న అమూర్ ప్రాంతంలోని టిండా ప్రాంతానికి వెళుతున్న అంగారా ఎయిర్ లైన్స్ విమానం గల్లంతు కావడంతో అధికారులు విమానం కోసం గాలించగా కుప్పకూలిందని తెలిసింది. అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.

# డ్వాక్రా మహిళలను వ్యాపారులుగా మార్చాలి

పొదిలి : గ్రామాల్లో స్వయంసేవా సంఘాల సభ్యులను వ్యాపారులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కేంద్ర బృందం అధికారులు సూచించారు. గురువారం మండలంలోని ఓబులక్కపల్లి గ్రామంలో డిఆర్డిఎ, డుమా ఇతర సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బృందం సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో బృందం సభ్యులు ప్రభాస్ శర్మ, డ్వాక్రా మహిళలు, వికలాంగ వృద్ధాప్య పింఛన్లు తీసుకుంటున్న లబ్ధిదారులు, ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. డ్వాక్రా మహిళలు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ద్వారా రుణాలు పొందుతున్న తీరు, తిరిగి చెల్లించే విధానం, వాటి వల్ల జీవన విధానంలో మెరుగైన పరిస్థితుల గురించి మహిళలు, లబ్ధిదారులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బృందం సభ్యులు ప్రభాత్ శర్మ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు కేవలం పొలం పనులే కాకుండా చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి సమీప పట్టణంలో అమ్మకాలు నిర్వహించే విధంగా ప్రోత్సహించాలన్నారు. స్వయం శక్తితో వ్యాపారం చేసుకునే విధంగా గ్రామీణ స్థాయిలో డ్వాక్రా మహిళలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారా అని అధికారులు ప్రశ్నించారు. అటువంటి కార్యక్రమాలు మండల స్థాయిలో జరుగుతున్నాయని చెప్పగా అందుకు అంగీకరించని సభ్యులు గ్రామీణ స్థాయిలోనే శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహిళలను ప్రోత్సహించాలని సూచించారు.

# నేడు ఏపీ కేబినెట్ సమావేశం.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 24

ఎస్ ఐ పి బి సి ఆర్ డి ఏ ప్రతిపాదనలకు ఆమోదం తెలపనున్న కేబినెట్. నాలా చట్ట సవరణపై చర్చించనున్న ఏపీ కేబినెట్.. పలు కొత్త పాలసీలపై కేబినెట్?లో చర్చ కేబినెట్?లో ఎల్ ఆర్ ఎస్, బి ఆర్ ఎస్ స్కీమ్?పై చర్చ లే అవుట్లు, భవనాల క్రమబద్ధీకరణపై కీలక చర్చ

# మక్తల్ పరివాహక ప్రాంత రైతులుమరియు ప్రజలు వర్షాల ప్రభావం నుండ.అప్రమత్తంగా ఉండండి

**మక్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గవినోళ్ల.రాధా లక్ష్మారెడ్డి.**



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. వర్షాకాలంలో, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహారపు అలవాట్లు, నీటి నిర్వహణ మరియు విద్యుత్ పరికరాల వినియోగం విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ జాగ్రత్తలు తీసుకోవడం వలన, సీజనల్ వ్యాధుల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు.

వ్యక్తిగత పరిశుభ్రత

చేతులు తరచుగా సబ్బుతో కడుక్కోవాలి, ముఖ్యంగా భోజనానికి ముందు, టాయిలెట్ ఉపయోగించిన తర్వాత.

వర్షంలో తడిసినట్లయితే, వెంటనే స్నానం చేసి, పొడి బట్టలు ధరించాలి.

దగ్గు, జలుబు ఉన్నప్పుడు మాస్క్ ధరించడం మంచిది.

ఆహారపు అలవాట్లు:

శుభ్రమైన నీటిని మాత్రమే తాగాలి, వీలైతే నీటిని మరిగించి చల్లార్చి తాగడం మంచిది

వీధిలో అమ్మే ఆహారాన్ని తినడం మానుకోవాలి

పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగిన తర్వాత మాత్రమే తినాలి

వేడి, తాజాగా వండిన ఆహారాన్ని మాత్రమే తినాలి

నీటి నిర్వహణ

ఇళ్ల చుట్టుపక్కల నీరు నిలవకుండా చూసుకోవాలి

దోమలు పెరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను శుభ్రం చేయాలి.నీటి నిల్వ ప్రదేశాలలో దోమల నివారణ మందులు చల్లాలి

విద్యుత్ పరికరాల వినియోగం

విద్యుత్ షాక్ నుండి రక్షణ కోసం తడి చేతులతో ఎలక్ట్రికల్ స్విచ్‌లు, సాకెట్లను ముట్టుకోకూడదు

విద్యుత్ పరికరాలను నీటి నుండి దూరంగా ఉంచాలి.విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలి

ఇతర జాగ్రత్తలు

వర్షాకాలంలో రోడ్లు జారుడుగా ఉంటాయి, కాబట్టి జాగ్రత్తగా వాహనం నడపాలి

వర్షంలో తడవకుండా గొడుగు లేదా రెయిన్ కోట్ ఉపయోగించాలి

రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తీసుకోవాలి

అనారోగ్యం అనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి

# బీసీ రిజర్వేషన్లపై కేంద్రం పై ఒత్తిడికి ఢిల్లీకి సీఎం. మంత్రులు.

**రాహుల్ గాంధీని కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి**



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో కీలక సమావేశం బీసీ రిజర్వేషన్ల సాధనలో భాగంగా ఇప్పటికే 42 శాతం కేటాయిస్తూ... తెలంగాణ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుని, ఆర్డినెన్స్ సైతం జారీ చేయగా..ప్రస్తుతం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉంది. అయితే బీసీ రిజర్వేషన్లపై కేంద్రం మీద ఒత్తిడి తీసుకువచ్చి, 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చాలని కోరుతూ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, తదితరులు ఢిల్లీ బాట పట్టారు. ఢిల్లీ లో లోక్ సభ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే లను సీఎం, మంత్రులు కలిశారు. ఖర్గే నివాసంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ల అంశం లేవనేత్తడంతోపాటు, 9వ షెడ్యూల్ లో చేర్చాలని కోరాలని విన్నవించారు. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే చిత్తశుద్ధితో పోరాడుతోందని అన్నారు. బీసీ వ్యక్తికి పీసీసీ అధ్యక్ష పదవి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ది అని, ఇతర పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ లు బీసీలకు అధ్యక్ష పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అంశం పై కేంద్రం తేల్చకపోతే రాష్ట్రంలో ఆ పార్టీకి మనుగడ ఉండదని హెచ్చరించారు. ఢిల్లీ బాట పట్టిన వారిలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# డంప్ యార్డ్ పై చర్యలు తీసుకోండి

**-బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి డిమాండ్**



బొల్లారం: జులై 24 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

గత కొన్నేళ్లుగా డంప్ యార్డ్ పై పిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడంతో బుధవారం స్థానికులతో కలిసి బొల్లారం మున్సిపల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చెత్త తరలించే వాహనాలను అడ్డుకున్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ లో శ్మశాన వాటిక సమీపంలో ఉన్న డంప్ యార్డ్ కారణంగా దుర్వాసన వస్తుందని, ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు మున్సిపల్ అధికారులకు పిర్యాదులు చేసారు. అధికారులు బదిలీలు జరిగి కొత్త అధికారులు వస్తున్నారు తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదని స్థానికులు ఆరోపించారు. బుధవారం చెత్త తరలించే వాహనాలను అడ్డుకోవడంతో మున్సిపల్ కమిషనర్ కిషన్ అక్కడకు చేరుకుని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై స్థానికులతో పాటు బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి సమస్యలపై కమీషనర్ కు వివరించారు. సమస్యలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం స్థానికులతో కలిసి బొల్లారం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని మరోసారి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని ఆయన హెచ్చరించారు.

# అయ్యా కౌశిక్ రెడ్డి ఇన్ని రోజుల తర్వాత హుజురాబాద్ ప్రజలకు మొఖం చూపెట్టకుండా తిరిగింది మీరు కాదా?

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24

ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయి కదా అని ప్రజల ముందు విన్యాసాలు చేయడం మానుకోవాలి కౌశిక్ రెడ్డి మీరు ఓడిపోతాము అనే భయంతో తప్పుడు మాటలతో ప్రజలను మభ్యపెట్టి మీరు ఓటు వేయకుంటే మేము (నా బిడ్డ భార్య నేను) చచ్చిపోతాము అని ప్రజలను మోసం చేసింది మీరు కాదా దమ్ము లేని మాటలతో ప్రజలను మోసం చేసి ఎమ్మెల్యే అయినా కౌశిక్ రెడ్డి మీరు ఈటల రాజేందర్ ని విమర్శించే స్థాయి కాదు. ఆ లెవలో కాదు. ఈటల రాజేందర్ ఉద్యమ పోరు బిడ్డ. నాటి తెలంగాణ ఉద్యమము నుండి నేటి వరకు ప్రతి అసెంబ్లీలో ప్రజా గొంతుకై ప్రజల తరుపున నేనున్నాను అని మాట్లాడిన వ్యక్తి ఒకేఒక్కడు ఈటల రాజేందర్ తప్పుడు మాటలతో ప్రజల ముందు విన్యాసాలు చేసే నీవు నిన్న శామీర్పేటలో జరిగిన మీటింగ్ ను చూస్తే నీ గుండె పగిలిపోవాలి కౌశిక్ రెడ్డి. ఏ ఊరికైనా ఈటల రాజేందర్ డబ్బులు పంపించిండు అని నువ్వు నిరూపిస్తే మేమంతా సామూహికంగా అంబేద్కర్ సాక్షిగా దేనికైనా సిద్ధంగా ఉన్నాము.. స్వచ్ఛందంగా హుజురాబాద్ ఈటల రాజేందర్ అభిమాన కార్యకర్తలు సొంత ఖర్చులతో పోయినారు తప్ప ఎవ్వరినీ ఒక్క పైసా కూడా ఆశించలేదు. ఈటల రాజేందర్ వద్ద ఉన్న కార్యకర్తలు నికార సైన సైనికులాంటి కార్యకర్తలు అని గుర్తుపెట్టుకో కౌశిక్ రెడ్డి. రాబోయే ఎన్నికలలో మా పాత్ర ఏమిటి మా పాత్రకు సూత్రధారులు ఎవరు అని అడగడానికి మాత్రమే వెళ్లారు. తప్ప ఎవరో డబ్బులు ఇచ్చి షామీర్పేటకు పిలిచిన వారు ఎవరు లేరు అయ్యా కౌశిక్ రెడ్డి ఈటల రాజేందర్ నీడను చూసి భయపడే మీరు ఈటల రాజేందర్ మాటలు వింటే బెదిరిపోయే మీరు ఈటల ని అనే స్థాయి మీకు లేదు సార్ మల్కాజిగిరి ప్రజలు ఎవ్వరికీ ఇయ్యలేనంత మెజారిటీ ఇచ్చి పార్లమెంటు సభ్యుడుగా గెలిపించినారు అది నీకు కనిపించడం లేదా కళ్ళు



ఉండి కూడా చూడలేని కబోదిలా నీ మాటలు వింటుంటే హాస్యాస్పదంగా ఉంది. కౌశిక్ రెడ్డి ఈటలపై దుమ్ము చల్లాలనే ప్రయత్నం చేస్తే అయ్యా కౌశిక్ రెడ్డి ఆకాశం పై ఉమ్మి వేస్తే అది వాడి ముఖం పైనే పడుతుంది. అనేది యధార్థం అది గమనించు రాబోయే ఎన్నికలలో నీకు డిపాజిట్ గల్లంతే తప్ప నీ గెలుపు మాత్రం లేదు. నీకు అదుపుతప్పే దొర మాటలు తప్ప ఏమీ లేదు. జాగ్రత్తగా ఉండాలి ఎదుటివారిని తిట్టే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెప్పగలరు నిరంతరం ఏదో ఒక రకమైన చీదరింపులతో ప్రజలు చీదరించుకుంటూ ఉంటే నీ ఉనికి ఎక్కడుంటుందో నువ్వు ఆలోచించుకోవాలి కౌశిక్ రెడ్డి . ఈటల రాజేందర్ జననేత జనం మధ్యలో ఉండే జనం గుండె చప్పుడు ఈటల రాజేందర్

# “పేదోడికి గడువు...!

**ఉన్నోడికి అరువు..!**
**ఇది ప్రజాస్వామ్యమా?**
**ధనస్వామ్యమా?”**
**సామాన్యులకు గడువు చెప్పుతూ..!**
**కోట్లు మింగినవాళ్లకు అవకాశం ఇస్తూ..?**
**చుంచు కుమార్, ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు**
**సమాజాన్ని హడలెత్తించే ప్రశ్నలు**
**“పేదోడికి గడువు... ఉన్నోడికి అరువు..?”**



హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ జూలై 24:

ఈ పదాలు బహుశా ఈ తరం ప్రజల మనోవేదనను అక్షరాలా ప్రతిబింబిస్తున్నాయి. ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ సంధించిన ఈ పదాలు, పాలకుల నిర్లక్ష్యంపై కాదు – ప్రజాస్వామ్య వ్యవస్థను డబ్బు గలవారి చేతుల్లో అప్పజెప్పిన సమాజంపై గట్టి ధ్వని.

గడువు వుంటుంది పేదోడికి మాత్రమే..
రైతు రుణం చెల్లించలేకపోతే భూమి వేలం వేస్తారు.
ఒక విద్యార్థి ఫీజు చెల్లించలేకపోతే పరీక్షకు
అనుమతి లేదు.
ఒక కూలీ రేషన్ అప్డేట్ చేయకపోతే ఆకలి...!
కానీ వేల కోట్లు అప్పులు తీసుకుని విదేశాల్లో
విహరిస్తున్న వాళ్లకు...?
గడువు లేదు. అరెస్ట్ లేదు. నోటీసు లేదు.
“ఇదేనా సమానత్వం? ఇదేనా
ప్రజాస్వామ్యం?” ప్రశ్నిస్తున్నాడు చుంచు కుమార్.
గడువు ఎలా వుంటుంది?
పేదోడికి ఉన్నోడికి
దరఖాస్తు ఫారమ్ – గడువు రుణ మాఫీ
– మరో అవకాశం
కరెంట్ బిల్ ఆలస్యంగా చెల్లిస్తే – జరిమానా వేల
కోట్లు డిఫాల్ట్ చేసినా – నెమ్మదిగా విచారణ
తప్పుడు అడ్డు కోసం – తిరుగులాటలుఓ కాఫీకి –
ఫైలే ఒకే
చుంచు కుమార్ ఘాటైన వ్యాఖ్యలు:
“నక్సలైట్లు దేశభక్తులు అని ఎన్టీఆర్ అన్నాడు.
కానీ నేటి పాలకుల మాటల్లో ు ప్రజల కోసం
పోరాడేవాళ్లు మాత్రం దేశద్రోహులు. అలా
అయితే దేశాన్ని మింగినవాళ్లు దేశరక్షకులా?”
ఇది వ్యంగ్యం కాదు. ఇది సమాజంలో ఏర్పడిన
ద్వంద్వ విలువలపై ఎత్తిపోసే వాస్తవం.
ప్రభుత్వాలు అధికారులకు గడువులు పెట్టవు –
కానీ పేద ప్రజలకు మాత్రం
గడియారానికి తాళం వేస్తాయి!
ఇదే ప్రశ్న ఎవరి కోసం గడువు? ఎవరిది తప్పు?
1. పేదోడు అప్పు చెల్లించకపోతే – ఉరి వేసుకున్నాడు.
2. ఉన్నోడు కోట్లు తినేసినా – విమానాలు ఎక్కాడు.
ఇది ప్రభుత్వ వైఫల్యం కాదు... ఇది మన
ప్రజాస్వామ్యానికి వేసిన మురికె చెట్టు.
స్పష్టమైన హెచ్చరిక:
“జనం త్వరలోనే గీస్తారు నిజమైన గడువు!”
“ఇది హెచ్చరిక కాదు – ఇది ప్రజల శపథం!”
చుంచు కుమార్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రజల
గుండెల్లో ముడివేసిన ఆవేదనకు ప్రతిఫలంలాంటివి.

ప్రజాస్వామ్యం నిజంగా సామాన్యుడి కోసం అయితే ు గడువులూ, అవకాశాలూ ఒకేలా ఉండాలి.

గొప్ప ముగింపు – ప్రజల చేతిలో గడియారం ఉంది..
“గడువు” అనే మాట సామాన్యునికి శిక్షలా మారకూడదు.
“అరువు” అనే సౌలభ్యం ఉన్నవాళ్ల స్వేచ్ఛగా మారకూడదు.

పెద్దవాళ్లు తినే టేబుల్‌కి పరిమితమైన ప్రజాస్వామ్యం... ప్రజలకి అవసరమేనా?

“ఇది ప్రజల గడువు సమరం ప్రారంభమైన సంకేతం!”
ఈ కథనం ఓ విమర్శ కాదు...
ఇది ఒక ఉద్యమానికి బీజం.
పేదోడు గళమెత్తినపుడు ు మార్పు మౌనంగా ఉండదు.

# పైసలకు అమ్ముడుపోయేది ఎవరు..? ఓటరా..? లేదా నాయకుడా..?

## అవినీతిని పెంచి పోషించేది ఎవరు..?

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24



ఓటరా..? లేదా నాయకుడాలి..?
మీ భవిష్యత్తును అంగట్లో తాకట్టు పెట్టేది ఎవరు..?
ఓటరా లేదా ప్రజా నాయకుడా..?
ఎవరి వెర్రితనాన్ని వజ్రాయుధంగా మలుచుకుంటారు..?
ఊటరా లేదా ప్రజా నాయకుడా.. ?
అప్పటి మందం పైసలు చూసుకునేది ఎవరు.. ?
ఓటరా లేదా ప్రజానాయకుడా.. ?
ఐదు సంవత్సరాలు బానిసత్వంలో మగ్గేది ఎవరు.. ?
ఓటరా లేదా ప్రజా నాయకుడా.. . ?
ఓటర్ల కు పైసలు ఇచ్చి ఓట్లు కొనుక్కునేవాడు మీకు
చూపెట్టే సాక్ష్యం ఏంటో.. ?
వల్ల రాజకీయ మేనిఫెస్టో నా.. ?
అవినీతిగా మారిన ఓటర్ ప్రశ్నించలేదని ధైర్యమా.. ?
ప్రజా నాయకులు ఎన్ని తప్పులు చేసినా ఓటర్లు
ఎందుకు నోరు మెదుపరు తెలుసుకోవచ్చా.. ?
అవినీతిగా మారినందుకు మాటలు రావట్లేదా..?
ఐదు సంవత్సరాలు గంపగుత్తగా ఓట్లను
కొన్నందుకా.. ?
ఇక్కడ ఎవరు ఎవరిని మోసం చేస్తున్నారు.. ?
దయచేసి అర్థం చేసుకోండి ఇందులో ఉన్న
అంతర్యం ని తెలుసుకోండి.. ?
చుంచు కుమార్ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు
మీ భవిష్యత్తును తాకట్టు పెట్టడమే..!
“ఒక నోటు కోసం ఓటుకై – ఐదు సంవత్సరాల
బానిసత్వం ఎందుకు?”
“నాయకులు అవినీతిపరులైతే, వారిని తయారు
చేసినవారు ఎవరు?”
మీరు! – మనస్సాక్షిగా, దైవసాక్షిగా, పిల్లల
భవిష్యత్తు సాక్షిగా ఒక్కసారి ఆలోచించండి!
ఓటు ఒక సాధారణ నోటు కాదేమో తెలుసుకోండి!
ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రాయుధం.
దాన్ని అమ్ముకోవడం అంటే,
మనల్ని మనమే దోచుకోవడం, మన ఇంటిని
మనమే తగలబెట్టడం.
“ఓటు అంటే మామూలు ఆయుధం కాదు...
అది రాజ్యాంగం ఇచ్చిన పవిత్రమైన ఆయుధం!”
“కర్ణుని కవచకుండలాలు ఉండగానే అతనికి ముప్పే
లేదు ఓటుతో ఉన్న ఓటరికి – ఎవ్వరూ
మోసం చెయ్యలేరు!”
ఓటు అమ్ముకునే ఓటరా... ఒక్కసారి ఆలోచించు!
ఓటు అమ్మడం పాపం కాదు అనుకుంటే –
అది భయంకరమైన మూర?త్వం.
నీ ఓటుతో చెడ్డవాళ్లను గెలిపిస్తే – నీ పిల్లల
భవిష్యత్తే చీకట్లో పడుతుంది.
నీ స్వంత చేతులతో ఓటు అమ్మితే – తరువాత
ప్రభుత్వాన్ని నిలదీయే హక్కు నీకెక్కడుంది?
“నీవే అవినీతి ఓటర్ అయితే – నీవే అవినీతి
నేతను తయారు చేస్తావు!”
మీ పిల్లల భవిష్యత్తు అంగట్లో తాకట్టు పెట్టకండి.
“ఓటుకు ఇచ్చే ఐదువేల రూపాయలు – మీ
పిల్లల విద్యానాశనం చేస్తాయి.”
ఎందుకంటే ప్రభుత్వ పాఠశాలలు పని
చేయకుండా – మీరు ప్రైవేట్ పాఠశాలకే వెళ్లాల్సి వస్తుంది.
పెరిగే ఖర్చులు తగ్గే అవకాశాలు
ఇవి అన్నీ ఓటుకు అమ్ముకున్న నిమిషం
నుంచే మొదలవుతాయి.
మీ ఓటు శక్తిని గుర్తించండి!
మీ ఓటుతో సర్పంచిని గెలిపించవచ్చు
మీ ఓటుతో ఎంఎల్ఏ, ఎంపీ ని నిలదీయవచ్చు
మీ ఓటుతో ప్రధానమంత్రి కూడా మారవచ్చు!
ఓటుతో దేశ దిశను మార్చవచ్చు
అలా ఓటుకు ఇచ్చే విలువ మీకు అర్థమవుతుంది.
ఓటుకు డబ్బు ఇచ్చేవారిని ఏమనాలి?
వాళ్లను ప్రశ్నించండి!
“ఏమి చేశావ్ గత ఐదేళ్లు? నీ మేనిఫెస్టో వద్దు –
నీ నిజాయితీ చూపించు!”
ఓటు కోసమే డబ్బు ఇవ్వడం అంటే:
నీ స్వేచ్ఛను కొలిచే బేరం
నీ గొంతు మూసే ఒప్పందం
నీ ఇంటికే నిప్పు పెట్టే నీ కాలి నిప్పులాంటి పని
జీవితం మారాలంటే – ఓటు మారాలి
మీరు మారితే – నాయకులు మారతారు
నాయకులు మారితే – పాలన మారుతుంది
పాలన మారితే – సమాజం అభివృద్ధి చెందుతుంది
సమాజం మారితే – మన దేశం
మహోన్నతంగా ఎదుగుతుంది!
ఓటు ఓ వజ్రాయుధం..!
“ఓటు అమ్ముకోవడం కాదు – అభివృద్ధి లక్ష్యంగా
ఓటు వేయండి”
“అభ్యర్థి నిజాయితీ చూసి ఓటేయండి – కులం,
మతం, డబ్బు కన్నా నిజమైన సేవను చూసి ఓటేయండి”
“ఓటు అమ్ముకున్నా – ప్రభుత్వాన్ని తిట్టే
హక్కు కోల్పోతారు!”
“ఓటు ఒక రోజు ఆనందం కాదు – ఐదేళ్ల శాపం”
“అవినీతి ఓటర్లే – రాజకీయాన్ని వ్యాపారంగా మార్చారు”
ఓటు గొప్పదనం.. ! తెలుసుకో వోటరా..!
ఒక నోటు కోసం ఓటు అమ్ముకుంటే
ఒక మనిషి మనుష్యత్వాన్ని కోల్పోతాడు.
ఒక సమాజం చీకట్లోకి వెళుతుంది.
ఒక దేశం అంధకారంలో తేలుతుంది.
ఓటరు అంటే దేవుడు లాంటి వాడు!
నీ ఓటు = నీ భవిష్యత్‌కు వేదం
నీ ఓటు = నీ పిల్లల విద్యకు అద్దం
నీ ఓటు = నీ సమాజానికి మార్గదర్శి

ఈసారి ఓటు ఓ ధర్మయుద్ధం – నీ చేతిలోని ఓటు నీ ధర్మానికి పరీక్ష!

నీవు నిలబడితే – సమాజం నిలబడుతుంది!
నీవు అమ్ముకుంటే – దేశం మౌనంగా
కన్నీటి వర్షం కురిపిస్తుంది!

# అచ్యుతానందన్‌కు వీడ్కోలు.

### అళప్పుజలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24**

అచ్యుతానందన్ భౌతికకాయానికి గౌరవ వందనం సమర్పిస్తున్న పోలీసులు అళప్పుజ శ్రామికజన పక్షపాతి, దిగ్గజ కమ్యూనిస్టు నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్.అచ్యుతానందన్‌కు లక్షల మంది అభిమానులు అశ్రునయనాలతో కడపటి వీడ్కోలు పలికారు. ఆయన భౌతిక కాయానికి బుధవారం రాత్రి 9 గంటల సమయంలో అళప్పుజలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. అచ్యుతానందన్ కుమారుడు అరుణ్‌కుమార్ తండ్రి చితికి నిప్పంటించారు. 1946లో పున్నప్ర-వయలార్ పోరాటంలో అమరులైన కమ్యూనిస్టు నేతల స్మారకాలు, సమాధులున్న వలియ చుడుకాడులో అంతిమ సంస్కారాలు జరిగాయి. 101 ఏళ్ల వయసులో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం అచ్యుతానందన్ తుది శ్వాస విడిచారు. మంగళవారం మధ్యాహ్నం వరకూ తిరువనంతపురంలో ఆయన పార్థివదేహాన్ని ప్రజలు, అభిమానులు సందర్శించారు. ఆ తర్వాత ప్రత్యేకంగా అలంకరించిన బస్సులో ఊరేగింపుగా అళప్పుజకు తీసుకొచ్చారు. వర్షంపడుతున్నా లెక్కచేయకుండా అనేక గ్రామాల ప్రజలు ఆయనను కడసారి చూసేందుకు దారిపొడవునా గంటల తరబడి నిరీక్షించారు. తిరువనంతపురం నుంచి సుమారు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న అలప్పుజకు చేరుకోవడానికి 16 గంటలకు పైగా సమయం పట్టింది. అనంతరం అచ్యుతానందన్ స్వగృహంలో, సీపీఎం జిల్లా కార్యాలయంలో ఆయన భౌతిక కాయాన్ని ఉంచగా పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు దర్శించుకున్నారు.

# సినీ నటుడు రాజీవ్ కనకాలకు పోలీసుల నోటీసులు?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24**

సినీనటుడు రాజీవ్ కనకాలకు హైదరాబాద్ లోని రాచకొండ పోలీసులు నోటీసులు జారీ చేశారు. పెద్ద అంబర్ పేట్, మున్సిపాలిటీ పసుమ మూలలో తనకు సంబంధించిన వివాదాస్పద ప్లాటును నీ ఇండస్ట్రీకి చెందిన విజయ్ చౌదరికి గతంలో విక్రయించాడు అయితే లేని ప్లాంటును ఉన్నట్లు చూపి తనను మోసం చేశారని బాధితుడు ఆరోపించారు.

పూర్తి వివరాలలోకి వెళితే ... హైదరాబాద్ శివారులోని పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ, పసుమాముల రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 421 వెంచర్‌లో రాజీవ్ కనకాలకు ఓ ఫ్లాట్ ఉంది. ఈ ఫ్లాట్‌ను ఆయన కొన్ని నెలల క్రితం విజయ్ చౌదరికి విక్రయించారు. అధికారిక రిజిస్ట్రేషన్ కూడా జరిగినట్లు తెలుస్తోంది.

అయితే, విజయ్ చౌదరి అదే ఫ్లాట్‌ను ఎల్బీనగర్‌కు చెందిన శ్రవణ్ రెడ్డి అనే వ్యక్తికి రూ. 70 లక్షలకు విక్రయించారు. కానీ, ఆ తర్వాత అసలు సమస్య మొదలైంది. ఇటీవల శ్రవణ్ రెడ్డి తన ఫ్లాట్‌ను పరిశీ లించేందుకు వెళ్లినప్పుడు, సదరు ప్లాట్ ఎక్కడా కనిపించకపోవడం, ఆ స్థలంలో ఆనవాళ్లు లేకపోవడం గమనించారు. తనను నకిలీ స్థలంతో మోసగించారన్న అనుమానంతో విజయ్ చౌదరిని సంప్రదించారు.

అయితే, దీనిపై వివాదం నడుస్తోందని, ఏదైనా ఉంటే కూర్చొని మాట్లాడుకుందామని చెప్పి తప్పించుకున్నా డని,సమాచారం. గట్టిగా అడిగితే అంతు చూస్తానని బెదిరించినట్లు శ్రవణ్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు విజయ్ చౌదరిపై కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ముందుగా స్థలాన్ని విక్రయించిన రాజీవ్ కనకాలపాత్రను పరిశీలించేందుకు ఆయనకు నోటీసులు జారీ చేశారు.

# బీజేపీ పార్టీలో భారీగా చేరికలు



**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ జులై 24**

ఖానాపురం మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన శీలం రాములు బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రాధారపు అశోక్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డిలి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈసందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమని ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షులు ఆబోత్ రాజు ,ప్రధాన కార్యదర్శులు సహదేవ్ అనుమతుల విజయ్ ,ఉపాధ్యక్షులు కోడింయల యాకస్వామి,సీనియర్ నాయకులు లింగాబత్తుల యాకసాయన్న ,సామ మల్లా రెడ్డి కోరిటాల శ్రీనివాస్ బానోత్ అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు లోయలో పడి ఐదుగురు మృతి!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24**

ప్రమాదవశాత్తు బస్సు లోయలో పడి సంఘటన స్థలంలోనే ఐదుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన ఈరోజు మధ్యాహ్నం హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో మసేరన్ ప్రాంతంలో చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో అయిదు గురు,మృతిచెందగా, 20 మంది గాయపడ్డారు. సుమారు 25 మీటర్ల లోతుకు బస్సు దూసుకెళ్లింది. సర్కాఘాట్ నుంచి దుర్గాపూర్‌కు ఆ బస్సు వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. సర్కాఘాట్ పోలీసు స్టేషన్ పరిధిలో ప్రమాదం జరిగినట్లు మండి ఎస్పీ సాక్షి వర్మ తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. అయిదుగురు మృతిచెందారు. గాయపడ్డవారిని సివిల్ ఆస్పత్రికి తరలించారు. క్రిటికల్‌గా ఉన్న ప్యాసిం జర్లను బిలాస్‌పూర్ ఎయిమ్స్‌కు తీసుకెళ్లారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 31 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల కారణా లను ఇంకా వెల్లడించలేదు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతున్నది. అవసరమైన చర్యలు తీసుకుంటామని, బాధితుల సంఖ్యను వెల్లడించనున్నట్లు ఎస్పీ సాక్షి వర్మ తెలిపారు.

# ఐటీ ఉద్యోగాలు భారతీయులకు ఇవ్వొద్దు గూగుల్, మైక్రోసాఫ్ట్ కంపెనీలకు ట్రంప్ ఆర్డర్స్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24**

ఇండియాపైన, భారతీయులపైనా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్కసు కక్కుతూనే ఉన్నారు. ఇండియా తమకు చిరకాల మిత్రుడు అంటూనే.. సందర్భం వచ్చిన ప్రతీసారి ఇండియాపై తన ద్వేషాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. లేటెస్ట్ గా బుధవారం (జులై 23) గూగుల్, మైక్రోసాఫ్ట్ కంపెనీలకు ఇండియాలో ఉద్యోగ నియామకాలు ఆపేయాలని ఆర్డర్స్ పాస్ చేశారు. వాషింగ్ టన్ లో జరుగుతున్న ఏఐ సమ్మిట్ లో ప్రసంగించిన ట్రంప్.. విదేశాల్లో ఉద్యోగ నియామకాలు ఆపి.. అమెరికాపై ఫోకస్ చేయాలని పిలుపునిచ్చారు. అమెరికాలో ఎక్కువ జాబ్స్ క్రియేట్ చేసేందుకు అమెరికన్ కంపెనీలు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా భారతీయులకు ఐటీ ఉద్యోగాలు ఇవ్వద్దని ఆదేశించారు. అమెరికన్ కంపెనీలు గ్లోబల్ మైండ్ సెట్ నుంచి బయటకురావాలని అన్నారు ట్రంప్. దీంతో తమ కంపెనీలు అమెరికన్లను మరిచిపోతున్నాయనే ఫీలింగ్ లో అమెరికన్లు ఉన్నారని అన్నారు . అమెరికాలో ఉన్న ఫ్రీడం ను ఉపయోగించుకుని పెద్ద పెద్ద కంపెనీలు ఎదిగాయని.. కానీ పెట్టుబడులు మాత్రం విదేశాల్లో పెడుతూ ఆ దేశాలను డెవలప్ చేస్తున్నాయని మండి పడ్డారు. అమెరికన్ కంపెనీలు చైనాలో సంస్థలను ఏర్పాటు చేస్తూ, ఇండియాలో జాబ్స్ క్రియేట్ చేస్తూ.. ఐర్లండ్ లో లాభాలు క్రియేట్ చేస్తున్నాయన్నారు. ఈ విషయం కంపెనీలకు అర్థమవుతుందా.. అని ప్రశ్నించారు ట్రంప్. ఏఐ రేస్ లో అమెరికా ముందుండాలని.. అందుకోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో అమెరికాను ముందుంచాలని.. నిజమైన దేశ భక్తిని కంపెనీలు చాటుకోవాలని సూచించారు. టెక్నాలజీ కంపెనీలన్నీ అమెరికా కోసమే పనిచేయాలి.. అమెరికాను అన్ని రంగాల్లో మొదట్లో ఉంచడమే మన కర్తవ్యం.. అందులో ఏఐ టెక్నాలజీలో ప్రపంచానికి మార్గదర్శకంగా ఉండాలి.. దాని కోసం కంపెనీలు పనిచేయాలని అన్నారు ట్రంప్. ఈ సందర్భంగా ట్రంప్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు సంబంధించిన మూడు ఎక్జిక్యూటివ్ ఆర్డర్స్ పై సంతకాలు చేశారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు నియోజకవర్గం ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరావు నాయకత్వంలో కొట్టి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం కేంద్రంలో గల శ్రీ దాస ఆంజనేయ స్వామి సన్నిధిలో పూజ కార్యక్రమం నిర్వహించి,అనంతరం మండలం కేంద్రంలో కేక్ కట్ చేసి,కొత్తగూడెం ప్రభుత్వ హాస్పిటల్ నందు పాలు పండ్లు బ్రేడ్ పంపిణీ చేశారు. మరియు అనాధ ఆశ్రమంలో వృద్దులు సమక్షంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దాము మరియు లక్ష్మిదేవిపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ చెక్కులను పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి

**మంగపేట మండలం నివాస్ న్యూస్ జిల్లా 24**

జులై 24 వ తారీకు అనగా గురువారం రోజునా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు గురువారంరోజు మంగపేట మండల కేంద్రం లో మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన వారు ఇటీవల అనారోగ్యం తో హాస్పిటల్ లో చికిత్స పొందిన వారికీ మెడికల్ బిల్లు మందుల ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (cm r ) చెక్కులను లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి

లబ్ధిదారుల వివరాలు..

1) చెట్టుపల్లి తిరుపతి రావ్ అఖినేపల్లి మల్లారం
23,500 వేల రూపాయలు
2) సనప రామనాథం బండారిగూడెం
54,000 వేల రూపాయలు
3)సోమ రాములమ్మ బుక్షంపేట
32,500 వేల రూపాయలు
4) చిట్టీమల్ల జగద్దంబ బుచ్చ0పేట
1,10,000 వేల రూపాయలు
5)పచ్చ వెంకన్న చేరుపల్లి
24,000 వేల రూపాయలు
6) తెల్లం లక్ష్మయ్య చుంచుపల్లి
60,000 వేల రూపాయలు
7) దిడ్డి శోభ రాని తిమ్మంపేట
39,000 వేల రూపాయలు
8) గుడే భారతి తిమ్మ0పేట
21,500 వేల రూపాయలు
9) పుల్లపు రమణయ్య తిమ్మ0పేట
38,000 వేల రూపాయలు
10) పొట్రూ శ్రీకాంత్ అనుపమ రామచంద్రుని పేట
28, 000 వేల రూపాయలు
11) కొండేటి గాయత్రి రాజుపేట
38, 000 వేల రూపాయలు
12) బొనుగు వెంకట రామారావు రాజుపేట
29,000 వేల రూపాయలు



13) బోనుగు సాయన్న రాజుపేట ఒక లక్ష రూపాయలు
14) రాసల బాబు మోట్లగూడెం
44,000౦54500 వేల రూపాయలు
15) పల్లపు పెద్దోరాజు మంగపేట
1,10,000 వేల రూపాయలు
16) కుర్సం కాళికా కొత్తూరు రాజుపేట
22,500 వేల రూపాయలు
17) బొడ్డు రాములు చేరుపల్లి
90,వేల రూపాయలు
18) కుర్రావుల రమేష్ కోమటి పల్లి
13,500 వేల రూపాయలు
19) ఎత్తిని రాకేష్ కోమటిపల్లి
17,500 వేల రూపాయలు
20) వాసబోయిన బొండయ్య కోమటిపల్లి
33,500 వేల రూపాయలు
21) శాఖమూరి రాంబాబు కమలాపురం
24,000 వేల రూపాయలు
22) రఫిదా కమలాపురం
22,000 వేల రూపాయలు
23) వల్లి జ్యోతి దేవనగారం (రాజుపేట )
33,500 వేల రూపాయలు
24) అన్ని ఈశ్వరరావు కమలాపురం
1,24,000 వేల రూపాయలు

లబ్ధిదారులకి చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం...

జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సెక్రటరీ తుడి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, కారం రామ్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వస్తే మళ్లీ ఆ తప్పులు చేయం కేటీఆర్

### పార్టీ కేడర్ను కండ్లలో పెట్టుకుని చూస్కుంటం: కేటీఆర్
### రేషన్ కార్డులివ్వడం గొప్ప కాదు.. ప్రభుత్వ బాధ్యత
### స్థానిక ఎన్నికలు బీఆర్ఎస్కు ప్రీ ఫైనల్
### కాంగ్రెస్ మోసాలు ప్రజలకు వివరించాలని వ్యాఖ్య

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24**

హైదరాబాద్, రాష్ట్రంలో తర్వాత అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పులు.. మళ్లీ పవర్లోకి వచ్చాక చేయమని తెలిపారు. అటు ప్రభుత్వాన్ని.. ఇటు పార్టీని సమన్వయం చేసుకుంటూ పార్టీ నేతలు, కార్యకర్తలను కండ్లలో పెట్టుకుని చూస్కుంటామని చెప్పారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లాగా పనిచేస్తున్నారని విమర్శించారు. వికారాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గానికి చెందిన పలు పార్టీల నేతలు బుధవారం బీఆర్ఎస్లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రీ ఫైనల్ అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని, మెజార్టీ స్థానాలు గెలిస్తే కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని తెలిపారు. ఓ తండ్రిలా ప్రజలను కేసీఆర్ కంటికి రెప్పలా కాపాడుకున్నారని చెప్పారు. చీకటి చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని, గుర్రం విలువ తెలియాలంటే గాడిదలను చూడాలని అన్నారు. రాష్ట్రంలో గుర్రాలెవరో. గాడిదలెవరో ప్రజలకు అర్థమైందని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది

ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్టుగా రేవంత్ ఎగిరెగిరి పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. "స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ మోసాలను ఇంటింటికీ తిరిగి వివరించాలి. స్థానిక ఎన్నికల్లో గెలిస్తే.. కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా సెట్రైట్ అవుతారు"అని కేటీఆర్ అన్నారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి.. ఎగిరితన్నే దున్నపోతును తెచ్చుకున్నామంటూ ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. ఆరు గ్యారంటీల పేరుతో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసింది.




రేషన్ కార్డులు ఇచ్చి రేవంత్ రెడ్డి గప్పాలు కొట్టుకుంటున్నారు. రేషన్ కార్డులు ఇవ్వడం గొప్ప కాదు. అది ప్రభుత్వ బాధ్యత. పింఛన్ తీసుకునే ఒక్కో పెద్దాయనకు రేవంత్ రెడ్డి రూ.40 వేల దాకా బాకీ ఉన్నారు. ప్రతీ ఆడబిడ్డకు రూ.50 వేలు బాకీ పడ్డారు"అని కేటీఆర్ అన్నారు. కాగా, ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారికి వ్యతిరేకంగా పోలీసులను రాజకీయ ఆయుధంగా రాష్ట్ర ప్రభుత్వం వాడుతున్నదని ఆరోపించారు. బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ ఇంట్లో.. విద్యార్థి విభాగం నేతలతో కేటీఆర్ సమావేశమై మాట్లాడారు. ప్రశ్నించే గొంతుకలను అణిచివేసేందుకు కాంగ్రెస్ చేస్తున్న పోలీస్ రాజకీయం చెల్లదని తెలిపారు. విద్యా వ్యవస్థను ప్రభుత్వం భ్రష్టు పట్టించిందన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా దంచికొడుతున్న వర్షాలు ఢిల్లీ నుంచి సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24**

తెలంగాణ వ్యాప్తంగా కొన్ని రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణ కేంద్రం ఇప్పటికే జులై 26 వరకు భారీ వర్షాలు కురుస్తాయని అలర్ట్ జారీ చేసింది. బంగాళ ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ద్రోణి ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వానలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో ఇటీవల కురుస్తున్న భారీవానలతో తెలంగాన వ్యాప్తంగా పలు చోట్ల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ లో వానలతో ఎక్కడికక్కడ భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పతుంది. రోడ్లన్ని కూడా నీటి కుంటలుగా మారిపోయాయి. నాళాలు పొంగిపోర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలన్ని జలమయం అయిపోయాయి. పలు ప్రాంతాలలో.. వర్షాల వల్ల నడుము లోతు వరకు వరద నీళ్లు వచ్చేశాయి. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారు. తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి.. ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫెరెన్స్ లో తెలంగాణ అన్ని జిల్లాల అధికారులతో సమావేశం నిర్వహించారు. వర్షాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా అధికారులు 24/7 పాటు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ, నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో అన్ని శాఖలతో సమన్వయం



చేసుకుంటూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొవాలన్నారు. ప్రజలకు సాయం చేయడానికి అధికారులు జిల్లాల్లోనే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. హైదరాబాద్ పరిధిలో జీహెచ్ఎంసీ, జలమండలి, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా వంటి విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అలర్ట్ గా ఉండాలన్నారు. వైద్యశాఖాధికారులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎప్పటికప్పుడు సూచనలు చేయాలన్నారు. వాతావరణ శాఖ అలర్ట్ ఆధారంగా ముందస్తు హెచ్చరికల్ని జారీ చేస్తు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమున్న చోట టోల్ ఫ్రీనెంబర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ నిరంతరం అలర్ట్ గా ఉండాలన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి వడ్వాట్ మాజీ: సర్పంచ్ జి. రవీందర్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున మండలంలో వివిధ గ్రామాల ప్రజలు అప్రవతంగా ఉండాలని మాగనూరు మండల కాంగ్రెస్ నాయకులు వడ్వాట్ మాజీ : సర్పంచ్ జీ.రవీందర్ అన్నారు. వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు వర్షాల వల్ల పిడుగులు పడే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజలు విద్యుత్ స్తంభాల వద్ద నిలబడకూడదని, కరెంటు సమస్యలు ఉంటే సంబంధిత విద్యుత్ అధికారులకు తెలియజేయలన్నారు. చెట్ల కింద నిలబడటం విద్యుత్ వైర్లకు దగ్గర ఉండటం వల్ల పిడుగులు పడే అవకాశం ఉండి ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా చూసుకొని వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలంలో ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, కలుషిత ఆహారం, నీరు తీసుకోకుండా జాగ్రత్త పడాలఅన్నారు. ఒకవేళ ఎవరికైనా జ్వరం మలేరియా వ్యాధులు వస్తే సంబంధిత గ్రామాల్లోని ప్రభుత్వ దవఖానాలో వైద్యులను సంప్రదించాలని కోరారు.

## మంగపేట మండలంలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మంగపేట మండలం నివాస్ న్యూస్ జూలై 24**

టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు మంగపేట మండలం లో కాస్తూరి భాయి మహిళా మండలి వృద్ధాశ్రయంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి కేటీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మినారాయణ, పి ఏ సి ఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగారమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, జిల్లా మహిళా నాయకురాలు, కొమరం ధనలక్ష్మి ,పార్టీ నాయకులు, చిట్టీమల్ల సమ్మయ్య, కర్రీ శ్యాంబాబు, కూర్బన్ ఆలీ, చిలకమర్రి రాజేందర్, నూతిలకంటి ముకుందం,అయూబ్ , గాదె శ్రీనివాస్ చారి,యాదల్ల రాజయ్య, భుట్టో, తిరుపతి, దంతనపల్లి నరేందర్,, గ్రామ కమిటీ అధ్యక్షులు, నూనె లింగయ్య , ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, మునిగాల సాంబులు,యూత్ మండల అధ్యక్షులు గుమ్మల వీరాస్వామి, యూత్ నాయకులు నిమ్మగడ్డ ప్రవీణ్, పిల్లలమర్రి వేణు, ముప్పారాపు సందీప్, గౌని రమేష్, సంకోజు ప్రశాంత్, కర్రీ శ్రీను,కొమరం సందీప్ (చంటి), ఇందారాపు రమేష్,బడిశా నవీన్,,జాడి రవి, ఈశ్వర్ చందు, మహేష్ , సాంబయ్య, మునిగాలా మహేష్ , అజ్జు, సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, బీసా సాంబయ్య, మునిగేలా నరేష్, కుమార్ స్వామి, నవీన్, పాల్గొన్నారు,

## బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం ఈ ప్రాంతాల్లో భారీ వర్ష సూచన

### ఏపీలో వచ్చే 2 రోజులు భారీ వర్షాలు.. పిడుగులు పడే ఛాన్స్! హెచ్చరికలు జారీ..



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 24**


పశ్చిమమధ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతం మీదుగా ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. దీని ప్రభావంతో రానున్న రెండు రోజులు ఉత్తరాంధ్రలో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు, కోస్తాంధ్రలో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని డిజాస్టర్ మేనేజ్మెంట్ హెచ్చరికలు జారీ చేసింది ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తుంది పిడుగులతో కూడిన వర్షాలు నేపథ్యంలో చెట్లు, టవర్స్, పోల్స్ క్రింద, బహిరంగ ప్రదేశాల్లో నిలబడరాదు రేపు, ఎల్లుండి శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు,కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది.. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది..

## మాగనూరు.లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మాగనూరు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా మాగనూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్డు లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు నాయకులు తారక రామారావు అని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పోస్ట్ అశోక్ గౌడ్ మండల యువజన అధ్యక్షులు పల్లె మారెప్ప సీనియర్ నాయకులు పూల రాము ,డిజిల్ సాబన్న ,కటికే మహమ్మద్ ,వాకిటి రాజు ,గజపతి ,నవీన్ , రవి,మహేష్ తదితర బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## వైసీపీ నేత అనిల్ కుమార్ యాదవ్ కు నోటీసులు ఇచ్చిన కోవూరు పోలీసులు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 24**

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో వైసీపీ నేత అనీల్ కుమార్ యాదవ్ కు పోలీసులు నోటీసులు అందజేశారు. నోటీసులు ఇచ్చేందుకు కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ అనీల్ ఇంటికి వెళ్ళినసమయంలో.. ఆయన అందుబాటులో లేరు. దీంతో ఆయన నివాసానికి నోటీసులు అతికించారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు కోవూరు పోలీసు స్టేషన్ కు రావాలని నోటీసులో పేర్కొన్నారు.

## డిజిటల్ అరెస్టు పేరుతో 9 గంటలు నగ్నంగా కూర్చోబెట్టిన సైబర్ నేరగాడు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24**

డిజిటల్ అరెస్టు పేరుతో 9 గంటలు నగ్నంగా కూర్చోబెట్టిన సైబర్ నేరగాడు!

బెంగళూరులో డిజిటల్ అరెస్టు పేరుతో మహిళలను నగ్నంగా కూర్చోబెట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. థాయ్‌లాండ్‌లో టీచర్‌గా పనిచేస్తున్న మహిళ జులై 17న స్నేహితురాలిని కలిసేందుకు బెంగళూరుకు రాగా, గుర్తు తెలియని వ్యక్తి కాల్ చేసి అక్రమ నగదు బదిలీ ఆరోపణలు మోపాడు. రూ.58,477 వసూలు చేశాడు. అనంతరం డిజిటల్ అరెస్టు పేరుతో ఆమెను, ఆమె ఫ్రెండ్‌ను పూర్తిగా సోదా చేయాలని చెప్పి వాట్సప్ వీడియో కాల్‌లో 9 గంటలపాటు నగ్నంగా కూర్చోబెట్టాడు. కాగా, బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## కొనసాగుతున్న భారీ వర్షాలు

గుంటూరు జిల్లా ప్రతినిధి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో గురువారం ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జిల్లాలో ముసురు వాతావరణం ఏర్పడింది. పంటల సాగుకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. పలు ప్రాంతాల్లో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. నాగార్జునసాగర్ జలాశయానికి ఎగువ నుంచి నీటి ప్రవాహం కొనసాగుతోంది. గరిష్ట నీటి మట్టం 590 అడుగులు కాగా గురువారం సాయంత్రానికి 575 అడుగులకు నీటి నిల్వ చేరింది. పులిచింతల ప్రాజెక్టులోనూ నీటి నిల్వ పెరుగుతోంది. గరిష్ట నీటి నిల్వ 45.77 టీఎంసీలు కాగా గురువారం 20 టీఎంసీలకు చేరింది. గుంటూరు జిల్లాలో 24 రోజుల్లో 127.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 199.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అవసరం కంటే 56 శాతం అదనంగా కురిసిందని అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లాలో ఇప్పటి వరకు 101.4 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 125.4 మిల్లీ మీటర్ల వర్షం కురిసిందని అధికారులు చెప్పారు.

## స్థానిక రిజర్వేషన్లపై బిగ్ అప్‌డేట్ రేపే రిజర్వేషన్ల ఖరారు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24**

తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30లోగా గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మరోవైపు ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి చట్టబద్ధత కల్పనకు పంచాయతీరాజ్ చట్టానికి సవరణలతో త్వరలో ఆర్డినెన్స్ సైతం తీసుకురానుంది. అయితే మొదటి నెల రోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేయాలని, ఆ తర్వాతి 2 నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేసింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం విధించిన గడువు రేపటితో ముగియనుంది. కానీ ఇప్పటి వరకు స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై స్పష్టత రాలేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ఈ నెల 10న రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అనంతరం గవర్నర్కు పంపిన ఆర్డినెన్సు రాజ్ భవన్ నుంచి స్పష్టత రావడం లేదు.

దీంతో ఆర్డినెన్స్ ఎప్పుడు జారీ అవుతుంది? రిజర్వేషన్లు ఎలా ఉంటాయి? అనే అంశాలు రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి. అన్ని రాజకీయ పార్టీల సన్నాహాలతో స్థానిక సంస్థల ఎన్నికల రాజుకుంటున్న నేపథ్యంలో గతంతో పోల్చితే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఏ విధంగా ఉండవచ్చనేది చర్చనీయాంశంగా మారింది. గవర్నర్న్యాయనిపుణుల అభిప్రాయాలు సేకరిస్తున్నారని, ఆర్డినెన్సు నిర్ణయం తెలిపేందుకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని తెలిసింది. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చే అంశంపై కేంద్రం సైతం ఇంత వరకు ఎలాంటి ముందడుగూ వేయలేదు. కేంద్ర మంత్రులు, బీజేపీ నాయకుల ప్రకటనలు పరిశీలిస్తే ఈ విషయం ఇప్పట్లో తేలదని స్పష్టమవుతున్నది. దీంతో రిజర్వేషన్లపై ఎప్పుడు స్పష్టత వస్తుందోననే ఉత్కంఠ నెలకొంది.

పంచాయతీరాజ్ చట్టం– 2018 ప్రకారం చూస్తే..అన్ని రిజర్వేషన్లు కలుపుకొని 50 శాతానికి లోబడి ఉండాలి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ప్రస్తుతం ఉన్న 22 శాతం రిజర్వేషన్లను, 42 శాతానికి పెంచి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ఇందుకోసం ఆర్డినెన్స్ తేనుండటంతో.. అందులో పొందుపరిచే అంశాలు, బీసీ జనాభా లెక్కలు, వాటిని బట్టి మారే రిజర్వేషన్లు చర్చనీయాంశమయ్యాయి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు వారి జనాభా ప్రాతిపదికన ఖరారు కానున్నందున వాటి విషయంలో పెద్దగా మార్పు ఉండకపోవచ్చునని అంటున్నారు. అయితే రిజర్వేషన్లు మొత్తంగా మారిపోయే అవకాశం ఉందని, కాబట్టి ఎస్సీ,ఎస్టీ




స్థానాలు కూడా కొంత మేరకు ప్రభావితం కావచ్చునని చెబుతున్నారు. వార్డు స్థానాలు మొదలు సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ అధ్యక్షులు, జడ్పీ చైర్పర్సన్ స్థానాల వరకు రిజర్వేషన్లలో మార్పులు జరిగే అవకాశాలున్నాయని అధికారులు పేర్కొంటున్నారు.

ఇప్పటివరకు.. గతంలో ఉన్న రిజర్వేషన్లు రెండు పదవీ కాలాల (టర్మ్) సమయం కొనసాగాయి. ఇప్పుడు ఒకే టర్మ్ రిజర్వేషన్లు పరిమితం కానున్నాయి. అంటే ఈసారి నిర్ణయించే రిజర్వేషన్లు ఒక టర్మ్ మాత్రమే ఉంటాయన్న మాట. ఈ కారణంగానూ రిజర్వేషన్ స్థానాల్లో అనేక మార్పులు చోటు చేసుకోవచ్చునని అంటున్నారు.


రేపే రిజర్వేషన్ల ఖరారు,

హైకోర్టు తీర్పు ప్రకారం మొదటి నెల రోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉంది. దీని ప్రకారం రేపటితో ఆ గడువు ముగియనుంది. అయితే గవర్నర్ ఆమోదం కానీ, కేంద్ర ప్రభుత్వ ఆమోదం కానీ ఇంతవరకు లభించలేదు. గవర్నర్న్యాయనిపుణుల అభిప్రాయాలు సేకరిస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. ఒకవేళ అదే కనుక జరిగితే రేపు గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చు. గవర్నర్ ఆమోదం తెలిపితే రేపే రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంది. మరోవైపు పంచాయతీరాజ్ చట్టం%-%2018 ను సవరించాలని కేంద్రం పై ఒత్తిడి తేవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తోంది. కానీ, అది అంత తొందరగా తేలే అంశం కాకపోవడంతో స్థానిక సంస్థలపై ఉత్కంఠ నెలకొంది. హైకోర్టు తీర్పు ప్రకారం సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నందున గవర్నర్ ఆర్టినెన్సు ఎలాంటి నిర్ణయం తీసుకోనట్లయితే కాంగ్రెస్ పార్టీ ప్రకటించే అభ్యర్థుల వరకు రిజర్వేషన్ను అమలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అంటే పార్టీ ప్రకారం రిజర్వేషన్లు కేటాయిస్తే కాంగ్రెస్ టికెట్లు 42 శాతం బీసీలకు లభించే అవకాశం ఉంది.

## సెప్టెంబర్ 22 నుంచి కర్ణాటకలో కుల గణనా : సీఎం సిద్దరామయ్య నిర్ణయం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24**

శివాజీనగరకర్ణాటక ప్రభుత్వం మరోసారి కులగణనకు తేదీలను ఖరారుచేసింది. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7వ తేదీదాకా కులగణన చేపట్టాలని బుధవారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలో జరిగిన సమావేశంలో నిర్ణయించారు. కులగణన లక్ష్యంగా జరగనున్న నూతన సామాజిక, ఆర్థిక, విద్యా సర్వే విషయమై ముఖ్యమంత్రి నివాస కార్యాలయంలో ప్రత్యేక భేటీ జరిగింది. వివిధ శాఖల మంత్రులు, వెనుకబడిన వర్గాల కమిషన్ అధ్యక్షుడైన మధుసూదన్ పాల్గొని కులగణన నిర్వహించే విధానంపై చర్చించారు. ఎలాంటి లోపాలు లేకుండా పలు జాగ్రత్తలు తీసుకుని సర్వే చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. "రాష్ట్రంలో కులగణన అనేది చాలా ప్రాముఖ్యమైన అంశం. ప్రతిపక్షాలచే ఆరోపణలు రానివ్వకూడదు. మానవ వనరులతో పాటుగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, పకడ్బందీగా నిర్వహించండి. కులవివక్షను రూపుమాపడంతోపాటు వెనుకబడిన వర్గాలకు తగు పథకాలు అమలుచేసేందుకు ఈ కులగణన గణాంకాలు సాయపడతాయి"అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. 7 కోట్ల జనాభా ఉన్న రాష్ట్రవ్యాప్తంగా కేవలం 15 రోజుల్లోనే సర్వేను పూర్తి చేయాలని సీఎం సూచించారు. అక్టోబర్ నెలాఖరుకల్లా సర్వే నివేదికను సమర్పించాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. కొన్నినెలల కిందటే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణనను




నిర్వహించిన సంగతి తెల్సిదే. అయితే సర్వేలో తమ జనాభాను తక్కువ చేసి చూపించారని ఒక్కలిగ, వీరశైవ లింగాయత్, ఎస్సీలు, బీసీల కులాలు తీవ్ర ఆందోళన చేయడం విదితమే. అనేకమంది మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా అసంతృప్తిని వ్యక్తంచేశారు. దీనివల్ల ప్రభుత్వం మరోసారి కులగణనకు సిద్ధమైంది. గతంలో కంథరాజు కమిషన్ సారథ్యంలో సర్వే చేపట్టారు. ఆనాడు 54 ప్రశ్నలకు సమాధానాలను ప్రజల నుంచి సేకరించారు. ఈసారి మొబైల్ యాప్‌ను వినియోగించనున్నారు. ఈసారి 1.65 లక్షల మంది ఎన్యూమరేటర్లు ఈ సర్వేలో బాధ్యతలు నిర్వర్తించనున్నారు. సీఎంతో భేటీలో వెనకబడిన కులాల సంక్షేమ మంత్రి శివరాజ్, బీసీ కమిషన్ చైర్మన్ మధుసూదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు తెలంగాణ కేబినెట్ భేటీ ఆ అంశాలపై కీలక చర్చ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24**

తెలంగాణ కేబినెట్ భేటీ శుక్రవారం జరగనుంది. సచివాలయంలో సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో కులగణన, గోశాల పాలసీ, జూనియర్ కళాశాలల పోస్టుల మంజూరు సహా పలు అంశాలపై చర్చించనున్నారు. స్వతంత్ర నిపుణుల కమిటీ ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన కులగణన నివేదికను క్యాబినెట్‌లో ప్రవేశపెట్టి చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో కులాల వారీగా గణాంకాల సేకరణ, ఆపై విధానాలు రూపొందించాలనే దిశగా ఈ చర్చ జరగనుంది.

గోశాల పాలసీకి తుది ఆమోదం

వివిధ గోశాలల నిర్వహణ, ఆర్థిక సాయం, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి రూపొందించిన గోశాల పాలసీపై ఈ సమావేశంలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది .

జూనియర్ కళాశాలల పోస్టులకు ఆమోదం

నూతనంగా ప్రారంభించబోతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలు కోసం అవసరమైన అధ్యాపకుల పోస్టుల మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది.

రేషన్ కార్డుల పంపిణీపై మార్గదర్శకాలు

జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు రేషన్ కార్డుల పంపిణీ జరగనున్న నేపథ్యంలో ఈ ప్రక్రియకు సంబంధించి మార్గదర్శకాలపై మంత్రివర్గంలో చర్చించే అవకాశం ఉంది.

ఇతర కీలక అంశాలపై చర్చ



ఇందిరమ్మ ఇళ్లు, యూరియా సరఫరా, మంత్రుల జిల్లాల పర్యటనల్లో ఎదురైన అంశాలు, సాగునీటి ప్రాజెక్టుల అంచనాల పెంపు, మత్స్య సహకార సంఘాలకు పర్సన్ ఇన్‌ఛార్జ్ నియామకాలపై కూడా ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశముంది.

ఢిల్లీలో సీఎం, డిప్యూటీ సీఎం

ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో ఉన్నారు. కులగణనపై ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రేవంత్ రాహుల్, ఖర్గేలతో సమావేశమై పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం లభించేలా చూడాలని కోరారు. బీజేపీ ఈ బిల్లును అడ్డుకునేందుకు అడుగడుగునా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మరోవైపు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌ను కేంద్ర హెూంశాఖకు పంపించారు.

## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి





**ములుగు నివాస్ న్యూస్ జూలై 24**

గురువారంరోజు వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి గాజుల శ్రీనివాస్ అన్న గాజుల సుధాకర్ నిన్న రాత్రి అనారోగ్యంతో పరమాదించారు. మరణ వార్త తెలియగానే వారి స్వగృహనికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## మక్తల్.లో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ జనసేన పార్టీ. డాక్టర్ మణికంఠ గౌడ్ ధూం ధాం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో.పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా ప్రీమియర్ షో ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా గురువారం ఈ చిత్రం విడుదల కావడంతో మక్తల్ వెంకటరమణ థియేటర్ వద్ద సందడి నెలకొంది. మక్తల్ జనసేన నాయకులు మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్థియేటర్దగ్గరధూమ్మ్ధ్యాన్సతోహెూరెత్తిస్తూ తమఅభిమానాన్ని చాటుకుంటున్నారు.

## ఘనంగా గుర్రం జాషువా వర్ధంతి

యర్రగొండపాలెం : పద్మ భూషణ్, కళా ప్రపూర్ణ, కవి కోకిల, కవితా విశారద, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 54వ వర్ధంతి వేడుకలు గురువారం యర్రగొండపాలెం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్క్ చార్జ్డ్ విభాగ వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య మాట్లాడుతూ గుర్రం జాషువా వినుకొండ ప్రాంతంలో జన్మించారని, జాషువా గొంతెత్తి పద్యాలు పాడితే పండిత వర్గం కూడా మెచ్చుకోకుండా ఉండలేరని అన్నారు. తన పదునైన కవిత్వం ద్వారా సమాజంలోని దురాచారాలను ప్రశ్నించి ఆలోచింపజేసిన మహాకవి జాషువా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి ఆంజనేయులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ ప్రొడక్షన్ సెక్రటరీ ఆదిమూలపు లోకయ్య, అధ్యక్షులు బూదాల గురవయ్య,

# జర్నలిస్టులకు గుడ్ న్యూస్

**తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన ... వచ్చే వారం జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్లు**




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 24**

ఖమ్మం జిల్లా జర్నలిస్టులకు సంబంధించి కీలకమైన మూడు ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్లు ఇస్తామని ప్రకటించారు. ఇవాళ(గురువారం, జులై 24) ఖమ్మం జిల్లాలోని వైరాలో టీయూడబ్ల్యూ జే (ఐజేయూ) నాల్గో జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.

వచ్చేవారంలో అక్రిడిటేషన్ కార్డులు: మంత్రి పొంగులేటి

వచ్చేవారంలో అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో యూనియన్ నాయకులతో చర్చించి ఫైనల్ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత వెంటనే హెల్త్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి సుప్రీంకోర్టులో ఉండటంతో న్యాయ నిపుణులతో చర్చించి ఎలాంటి ఆటంకం కలగకుండా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని మాటిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఉద్ఘాటించారు. జర్నలిస్టులకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు..

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు

**బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి**



**ములుగు నివాస్ న్యూస్ జూలై 24**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ములుగు జిల్లా కేంద్రంలోని ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి అధ్యక్షతన గాంధీ పార్క్ వద్ద కార్యక్రమానికి ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి హాజరై జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. తదనంతరం ములుగు జిల్లా కేంద్రంలో బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఉద్యమ నేత తెలంగాణ అభివృద్ధి ప్రదాత కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణకు భవిష్యత్ ఆశా కిరణం కేటీఆర్ అని కొనియాడారు. కేటీఆర్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేటీఆర్ నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు ములుగు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రధాన కూడల్లో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కటింగ్, అన్నదానం , వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోరిక పోమ నాయక్, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి, మాజీ మండల అధ్యక్షుడు గరిగే రఘు, మాజీ ఎంపిటిసి గండి కుమార్, మాజీ సర్పంచ్ సానికొమ్ము ఆదిరెడ్డి, దాసరి రమేష్, మాజీ ఆత్మ చైర్మన్, దుర్గం రమణయ్య, పార్టీ నాయకులు, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, దొడ్డ వెంకటరెడ్డి, కవ్వంపల్లి బాబు, బైకని సాగర్, ఎండి లియాఖత్ అలీ, రాజ హుస్సేన్, భూక్య అమర్ సింగ్, బైకని ఓదెలు, నేరెళ్ల శంకర్, గడ్డమీద భాస్కర్, దూడబోయిన శ్రీనివాస్, మెరుగు సంతోష్, ఉయ్యాల భద్రయ్య, ఎండి నాజర్ ఖాన్, బల్గూరి నవీన్, మొబ్బిన్, యాకూబ్, ఇరూపవిజయ, నునావత్ రాజశేఖర్, పాడియా చంటి, కోడిపాక మహేందర్, సురేష్ రెడ్డి, కవ్వంపల్లి రాజు,జెట్టి పున్నం, బుట్టి స్వామి, పాల్గొన్నారు.

# తమ కుటుంబంపై హత్యా యత్నం చేశారంటూ దుర్గ ఫిర్యాదు

**తమను ఇబ్బంది పెడుతున్న రవిచంద్ర, మామిడి విజయలక్ష్మి వారి అనుచరులపై చర్యలు తీసుకోవాలని విన్నపం**

**అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు**

**ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్**

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 24**

వివిధ సమస్యలపై తరలివచ్చిన అర్జీదారుల నుండి నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ లు అర్జీలు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అధికార్లకు ఫోన్లు చేసి వెంటనే సమస్యలను పరిష్కరించారు.

కాకినాడ జిల్లా తుని మండలం ఎస్. అన్నవరంకు చెందిన గొంప దుర్గ గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. మామిడి విజయలక్ష్మీ, రవిచంద్రల అనుచరులు రోడ్డును కబ్జా చేసి తమ కుటుంబంపై దౌర్జన్యం చేయడమే కాకుండా.. తమను చంపాలని చూస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గుంటూరు జిల్లా పట్టాభిపురంకు చెందిన పోకల రమాదేవి గ్రీవెన్స్ లో అర్జీఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ ఇంట్లో దొంగలు పడి బంగారం, నగదు దోచుకెళ్లారని.. దయ చేసి దొంగలను పట్టుకొని సొమ్మును రికవరీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కడప జిల్లా సింహాద్రిపురం గ్రామానికి చెందిన మహబూబ్ భాష గ్రీవన్స్ లో అర్జీఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన తండ్రి పులివెందులలో గతంలో స్థలాన్ని కొనుగోలు చేశారని.. దాన్ని కబ్జాదారులు ఆక్రమించారని దయ చేసి ఆక్రమణదారుల నుండి తమ స్థలాన్ని విడిపించాలని అభ్యర్థించారు.


టీడీపీ కేంద్ర కార్యాలయం,
మంగళగిరి

సోమవారం 24-07-2025 ఆంధ్రప్రదేశ్ ఛీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ ఆంధ్ర ప్రదేశ్ లోని జాతీయ మరియు రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలతో ఓటర్ లిస్టు తయారీ మరియు ఎన్నికల విధివిధానాలపై సలహాలు సూచనల కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ తరపున శ్రీ అలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ, పర్చూరి ఆశోక్ బాబు, మాజీ ఎమ్మెల్సీ మరియు కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యలయ కార్యదర్శి మరియు ఎస్ రాజశేఖర్, చైర్మన్, ఏపీ ఎడ్యూకేషన్ వేల్ఫేర్ అండ్ ఇఫ్రా స్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ వారు హాజరైయ్యారు. ఈ సమావేశానికి వైసీపీ మరియు లెఫ్ట్ పార్టీ నాయకులు కూడా హాజరైయ్యారు.

ప్రధానంగా ఈ సమావేశంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిపాదించిన స్పెషల్ ఇన్ టేన్సివ్ రివిజన్ ఆఫ్ ఓటర్ లిస్టు ఎస్.ఐ.ఆర్ పై చర్చ జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2002లో ఈ ఎస్.ఐ.ఆర్ జరిగి ఓటర్ లిస్టులను ఖరారు చేశారు. ఈ ఎస్.ఐ.ఆర్‌ను అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాటానికి కేంద్ర ఎన్నికల కమిషన్ సిద్ధం అవుతున్నట్లుగా, అందుకు గాను ఈ నెల 29న అన్ని రాష్ట్రాల సీఈఓలతో కేంద్ర ఎన్నికల కమిషన్ సమావేశం ఏర్పరిచింది. హాజరైన పార్టీలన్నీ కూడా బీహర్ మోడల్ ఎస్.ఐ.ఆర్ ను రాష్ట్రాల్లో అమలు చేస్తే ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా టీడీపీ తరపున ఈ ఎస్.ఐ.ఆర్ ను 2002 నుంచి కాకుండా రాష్ట్ర విభజన సందర్భంగా 2014లో జరిగిన ఎన్నికల ఓటర్ లిస్టు ప్రామాణికంగా తీసుకోవాలని కోరడం జరిగింది. 2002ని ఎస్.ఐ.ఆర్ కు పరిగణలోకి తీసుకుంటే ఉమ్మడి రాష్ట్రంలో, హైదరాబాద్ వలస వెళ్లిన ఆంధ్ర ప్రాంతం వారికి తిరిగి ఓటు పొందటం చాలా శ్రమతో కూడిన పని అవుతుంది. కాబట్టి విభజిత ఆంధ్రప్రదేశ్ లో ఎస్.ఐ.ఆర్ ను అమలు చేసే పక్షంలో ఎన్నికల కమిషన్ తగు జాగ్రత్తలు తీసుకుని 2014 ఎన్నికల సంబంధించిన ఓటర్ లిస్టును పరిగణలోకి తీసుకోవాలని, అన్ని రాజకీయ పార్టీల సలహా సంప్రదింపుల్లో మాత్రమే అది జరగాలని కోరడమైనది.

ఈ ఆంశంతో పాటు బీఎల్ఏలకు గుర్తింపు కార్డు ఇచ్చి వారి బాధ్యతలపై మండల, నియోజకవర్గ స్థాయిలో శిక్షణ ఇవ్వాలని కోరడమైనది.

ఇతర అంశాల్లో ప్రధానమైనవి :



1. వీవీ ప్యాట్ లో పార్టీ గుర్తింపు పెద్దదిగా చేసి.. దానిని ఎక్కువ సేపు నిలపాలి.
2. చనిపోయినవారి ఓట్లు తొలగించేందుకు బిఎల్ఓలకు స్థానిక సంస్థలతో సమన్వయం సూచించాలి.
3. ఒకే ఇంటి వారందరిని ఒక్కే పోలింగ్ కేంద్రంలో చేర్చాలి.. వివిధ పోలింగ్ స్టేషన్లో వారి పేర్లు రాకుండా నివారించాలి. ఈ విషయంలో 2024లో జరిగిన తప్పిదాలు మరల రాకూడదు.
4. "జీరో డోర్ నంబర్" విధానాన్ని రద్దు చేసి తాత్కాలికంగా పక్కింటి డోర్ నంబర్‌తో ఓటర్ చిరునామా గుర్తింపు విధానాన్ని అమలు చేస్తూ.. ఈ విషయంలో శాశ్వత పరిష్కారం చేయాలి.
5. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో సరైన సౌకర్యాల లేమితో ఎన్నికల సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు కాబట్టి ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలు, బిల్డింగ్‌లు వినియోగించే ఏర్పాటు చేయాలి.
6. డూప్లికేట్ ఓట్లు తొలగించేందుకు రాష్ట్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలి. అలాగే సరిహద్దు జిల్లాలు అయిన చిత్తూరు, నెల్లూరు, కర్నూలు వాసులు పక్క రాష్ట్రాల్లో ఉండే అవకాశం ఎక్కువగా ఉంది కాబట్టి, అవసరమైతే పక్క రాష్ట్రాలను యూనిట్ గా తీసుకుని ఒక్క వ్యక్తి దేశంలో ఒకే ఓటు విధానాన్ని అమలు చేయాలి.
7. ఈవీఎంలలో ఆటంకాల కారణంగా కోల్పోయిన సమయాన్ని పోలింగ్ ముగించే సమయానికి కలిపి ఓటర్లకు వెసులుబాటు కల్పించాలి.
8. బిఎల్ఏలకు శిక్షణ, గుర్తింపు కార్డులు జారీ చేయాలి.
9. ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టిన యాప్ ను ఆఫ్‌లైన్ లో కూడా పనిచేసే విధంగా అవకాశం ఇవ్వాలి.
10. 18 ఏళ్లు పూర్తైన విద్యార్థుల ఓటు నమోదు – కాలేజీల ద్వారా అవగాహన కల్పించే విధంగా ఎలక్షన్ కమిషన్ చర్యలు చేపట్టాలి.
11. వీవీప్యాట్ చిట్టీలు కనీసం 50% లెక్కించాలి.
12. వృద్ధులు, దివ్యాంగులతో పాటు గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి.
13. ఓటర్ల సంఖ్యను బట్టి కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. గరిష్టంగా 900 ఓట్ల ప్రతి పోలింగ్ బూత్ కు ప్రామాణికంగా తీసుకోవాలి.

దారపనేని నరేంద్రమీడియా కోఆర్డినేటర్

# సెప్టెంబరు 29 నుంచి శబరి ఎక్స్ప్రెస్ ప్రయాణ సమయం మార్పు



**గుంటూరు నివాస్ న్యూస్ జూలై 24**

శబరి ఎక్స్ప్రెస్ని సూపర్ – ఫాస్టుగా మారుస్తూ రైల్వేబోర్డు ఇటీవల నిర్ణయం తీసుకొన్న దృష్ట్యా సెప్టెంబరు 29 నుంచి ఈ రైలు ప్రయాణ సమయం మారిపోనుంది. 17229 తిరువనంతపురం సికింద్రాబాద్ శబరి ఎక్స్ప్రెస్ 20630 నంబరుగా మారుతుంది. ఈ రైలు తిరువనంతపురంలో సాయంత్రం 6.45కి బయలుదేరి తిరుపతికి రాత్రి 11.15కి , చీరాలకు వేకువజామున 4.08 , బాపట్లకు 4.23 , నిడుబ్రోలుకు 4.58 , తెనాలికి 5.28 , గుంటూరుకు ఉదయం 6.20 , సత్తెనపల్లికి 7.09, పిడుగురాళ్లకు 7.34, నడికుడికి 7.54, చర్లపల్లికి 10.29 , సికింద్రాబాద్కు 11 గంటలకు చేరుకొంటుంది. 17230 సికింద్రాబాద్ – తిరువనంతపురం శబరి ఎక్స్ప్రెస్ 20629గా మారు తుంది. ఈ రైలు నిత్యం మధ్యాహ్నం 2.25కి బయలుదేరి సాయంత్రం 5.19కి నడికుడి , 5.39కి పిడుగురాళ్ల , 6.14కి సత్తెనపల్లి , రాత్రి 6.50కి గుంటూరు , 7.48కి తెనాలి , 8.03కి నిడుబ్రోలు , 8.23కి బాపట్ల , 8.38కి చీరాల , అర్ధరాత్రి దాటాక 1.33కి తిరుపతి , మరుసటి రోజు సాయంత్రం 6.20కి తిరువనంతపురం చేరుకొంటుంది.

# ఏపీ క్యాబినెట్లో 50,000 కోట్ల పెట్టుబడులకు ఆమోదం

**లే ఔట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి చట్ట సవరణలపై చర్చ**



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 24**

ఎలక్ట్రానిక్స్ తయారీని ప్రోత్సహించేందుకు కొత్త పాలసీకి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పాలసీ రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ఉత్పాదనను పెంచడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా తీసుకు వచ్చారు. మంత్రివర్గ సమావేశం సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన వెలగపూడిలోని సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో 42 అంశాలపై చర్చ జరిగింది. దాదాపు నాలుగు గంటలపాటు సాగిన ఈ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పార్థసారధి మీడియాకు వివరించారు. స్టేట్ ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ బోర్డ్ (ఎస్ ఐ పి బి) ద్వారా సుమారు ?50,000 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడులు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మరియు ఉద్యోగ సృష్టికి దోహదపడతాయని మంత్రి తెలిపారు. అలాగే క్యాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (సి ఆర్ డి ఏ ఇందాక చెప్పాను నువ్వు ఇత్తావని నేను చూసిన) సంబంధిత ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సాగు భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చేందుకు సంబంధించిన నాలా చట్ట సవరణపై చర్చ జరిగింది. ఈ సవరణ భూమి ఉపయోగ నియమాలను సరళీకరించడం ద్వారా అభివృద్ధి ప్రాజెక్టులను సులభతరం చేస్తాయి. లే ఔట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి చట్ట సవరణలపై చర్చ జరిగింది. వీఎంఆర్డీఏ పరిధిలో భూసమీకరణపై, నీటి సరఫరా, సీపేజీ నిర్వహణ ప్యాకేజీలపై, ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ లేఔట్లకు కమిటీ సిఫార్సులపై , వార్డు వెల్ఫేర్, డెవలప్ మెంట్ కార్యదర్శి పోస్టుల అప్ గ్రేడ్ పై చర్చ జరిపి నిర్ణయం తీసుకున్నారు. విద్యుత్ జల వనరుల శాఖకు చెందిన పనులపై, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్, తిరుపతిలో తొక్కిసలాటపై ఇచ్చిన నివేదికపై, నూర్ బాషా దూదేకుల అభివృద్ధి కార్పొరేషన్ మార్పుపైనా మంత్రులు చర్చించారు. సింగపూర్ పర్యటనపైనా చంద్రబాబు స్పందించారు. గతంలో రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివద్ధి కోసం సింగపూర్ కన్సార్టియం ఏపీకి వచ్చిందన్నారు. ప్రభుత్వం మారిన తరువాత వారిని వెళ్లగొట్టారు. గత వైసీపీ ప్రభుత్వంలో సింగపూర్ కన్సార్టియం వారిపై అవినీతి ముద్ర వేసి కేసులు పెట్టేందుకు యత్నించారన్నారు. సింగ్ పూర్ వారితో ఉన్న మంచి సంబందాలను చెడగొట్టారని.. మళ్లీ వారితో సంబంధాలను పునరుద్ధరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తిరుపతి తొక్కిసలాటపై నివేదిక మేరకు బాధ్యులపై చర్యలుతతీసుకోవాలని కేబినెట్ నిర్ణయించింది. విచారణ కమిటీ అప్పటి గో సంరక్షణ శాల ఉన్నతాధికారిని బాధ్యుడిని చేసింది. ఆ అధికారిపైచర్యలు తీసుకోనున్నారు. తిరుపతి ఘటనపై అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధ్యతగా వ్యవహరించలేదన్నారు. కేబినెట్ భేటీ తర్వాత మంత్రులతో కలిసి చంద్రబాబు భోజనం చేశారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

సామర్లకోట :అసాంఘిక కార్యకలాపాలకు అవకాశాన్ని ఇస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు ఎదుర్కోక తప్పదని పెద్దాపురం డిఎస్పీ డి.శ్రీహరి రాజు హెచ్చరించారు. సామర్లకోట పోలీస్ స్టేషన్లో పట్టణ పరిధి లో 15 లాడ్జిలకు చెందిన యజమానులు, నిర్వాహకులతో డిఎస్పీ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం కల్పిస్తే సహించేది లేదన్నారు. సామర్లకోట పట్టణంలో బస్టాండ్, రైల్వే స్టేషన్లు ఒకేచోట ఉన్నందున అనేక రకాల ప్రజలు రాకపోకలు సాగిస్తారన్నారు. అయితే రూములకోసం వచ్చే ప్రతివారి వద్దనుంచి వారి వివరాలను వాస్తవికంగా సేకరించి మాత్రమే వారికి రూములు అందించాలన్నారు. ఆధాయం కోసం ఆశించి అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఈ విషయంలో కఠినంగా ఉన్నందున నిబంధనలు మీరితే ఎవరైనా చర్యలకు భాద్యులు కాక తప్పదని డిఎస్పీ శ్రీహరి రాజు హెచ్చరించారు.



ఏ సమయంలో నైనా ఆకస్మికంగా తనిఖీలు జరుపనున్నందున యజమానులు అప్రమత్తం గా ఉండాలని, రికార్డులు ఖచ్చితంగా నిర్వహించాలని ఆయన సూచించారు